నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
27 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల




## జగన్ అడ్డగోలు నిర్ణయాలతో
# మోసపోయిన ఎమ్మెల్యేలు

**ఆ పార్టీలో ఉన్న వారైనా జాగ్రత్తపడాలి**
**పేరుకే మూడు రాజధానులు - నిర్మాణంలో మూడు అంగుళాలు**
**అమ్మబోయే మద్యాన్ని కూడా తాకట్టు**
**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: దేశానికి, రాష్ట్రానికి హద్దులు, అవధులుంటాయి గానీ జగన్ నమ్మకద్రోహానికి మాత్రం ఏ హద్దులు ఉండవని జగన్ మాటలు నమ్మిన ప్రజలతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం మోసపోయారని, ఇక ఆ పార్టీలో ఉన్న వారైనా జాగ్రత్త పడాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. జగన్ అడ్డగోలు నిర్ణయాలతో ఆపార్టీ ఎమ్మెల్యేలంతా మోసపోయారని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నైజం అన్నారు. ద్రోహందగో జగన్మోహన్ రెడ్డి అని అందరూ అంటున్నారు. ఈయన చేసే అరాచకాలు, ఆకృత్యాలు ప్రతిరోజు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయన్నారు. వాడుకొని వదిలేయడం జగన్ నైజమని తన సొంత ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా బలిగొనడం ఆయన పని అన్నారు. జగన్ చెప్పేదొకటి, చేసేదొకటి, విశ్వసనీయత గురించి ప్రతిసారి మాట్లాడే జగన్ కు విశ్వసనీయత అనే పదానికి అర్థం తెలియదన్నారు. ఓట్లు వేసి గెలిపించిన పులివెందుల ప్రజలను అడ్డగోలుగా వంచించాడని ,కడప, పులివెందులలో పార్టీ మీటింగ్ లు పెడితే వారు కూడా ఛీత్కరించే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. జగన్ సమావేశాలంటేనే జనం బెంబేలెత్తుతూ, ఛీత్కరించుకుంటున్నారని

మిగతా 3లో

# బాలినేని వ్యూహం ఏమిటి?

బాలినేని హ్యూహం ఏమిటి.. గిద్దలూరా? ఒంగోలా?.. ఎక్కడి నుంచి పోటీ చేస్తారు.. క్యాడర్ పరిస్థితి ఏమిటి.. ప్రతి ఎన్నికల్లో ఇదే సందిగ్ధత చివరికి పోటీ జిల్లా కేంద్రం నుంచే జరుగుతుంది. వైకాపా అధిష్టానంలో చేపట్టిన మార్పు రాజకీయ సెగ బాలినేని సైతం చుట్టుముట్టినట్టుగానే ఉండటంతో ఆయన రాజకీయ అడుగులపై క్యాడర్‌లో అనేక అనుమానాలు నెలకొన్నాయి.

సూర్యప్రతినిధి, ఒంగోలు

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ పయనంపై క్యాడర్‌లో గందరగోళం నెలకొంది. వైకాపా అధిష్టానం చేపట్టిన నియోజకవర్గాల మార్పు సెగలు బాలినేనిని సైతం స్థానభ్రంశం చేయనున్నట్లు స్పష్టమౌతున్నాయి. ఇప్పటికే బాలినేని అనుచరులు, వైకాపా క్యాడర్‌లో బాలినేని ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే విషయంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. ఒంగోలు నుంచి రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేక గిద్దలూరు నుంచి పోటీకి అవకాశాలు ఉన్నాయా అనే సందిగ్ధతలో బాలినేని



అనుచరగణం ఉంది. కానీ బాలినేని మాత్రం ఒంగోలు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 25 వేల మందికి ఇళ్లపట్టాలు ఇవ్వకుండా పోటీ చేయనని గతంలో అనేక మార్లు ప్రకటించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలకు సమయం దగ్గరపడే కొద్ది ఇళ్లపట్టాలు పంపిణీ అనేది కనుచూపు మేరలో కనిపించని

మిగతా 3లో

**బాలినేనికి తాకిన వైకాపా అధిష్టానం మార్పు సెగ**
**గత ఎన్నికల మాదిరిగానే ఒంగోలు?**
**గిద్దలూరు నుంచి పోటీ అని ప్రచారం!**
**క్యాడర్‌లో గందరగోళం**
**ఒంగోలులో పోటీ చేయాలంటే 25 వేల ఇళ్ల పట్టాలు, భూకుంభకోణం దాటాలి**
**స్థానచలనం జరిగితే క్యాడర్ పరిస్థితి దారుణంగా మారే అవకాశం**
**గిద్దలూరులో పోటీ చేస్తే తన రాజకీయ భవిష్యత్తు కోసం వెళ్లినట్లు అపవాదు**
**ఇప్పటికే గిద్దలూరు వైకాపా క్యాడర్‌కు బాలినేని మీ అభ్యర్థి అని సంకేతాలు**
**సంకట పరిస్థితిలో బాలినేని రాజకీయ భవిష్యత్తు**

# అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్రా' క్రీడోత్సవాలు

**జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన క్రీడా సంబరాలు**
**ఒంగోలులో రెండు కిలో మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో ప్రదర్శన**
**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు జిల్లాలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలోనూ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ ప్రజాప్రతినిధులు, వి.ఐ.పి.లు, ఇప్పటికే వివిధ ప్రతిష్టాత్మక పోటీలలో విజేతలైన క్రీడాకారులు సమక్షంలో పండుగ వాతావరణంలో ఈ క్రీడలకు అంకురార్పణ జరిగింది. జిల్లా కేంద్రమైన ఒంగోలులో కలెక్టరేట్ నుంచి మినీ స్టేడియం వరకు రెండు కిలోమీటర్ల పొడవైన జాతీయ పతాకంతో నిర్వహించిన ర్యాలీకి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు బ్యాండ్ వాయిద్యాల మధ్య ఈ క్రీడా జ్యోతిని పట్టుకుని కలెక్టర్ ముందుకు సాగగా ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, మున్సపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డి.ఎస్.డి.ఓ రాజరాజేశ్వరి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.వనజ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో ప్రతిభ చాటి 'ఆడుదాం ఆంధ్రాకు జిల్లా తరపున అంబాసిడర్లుగా ఉన్న మనోజాయి, హిమాంషా, శ్రీలక్ష్మి, భక్త ధృవుడు ఆయనతో కలిసి నడిచారు. సుమారు మూడు వేల మంది నగర ప్రజలు, స్వయం సహాయక సంఘాల

మిగతా 12లో



7 లో...

## క్రీడల్లో సత్తాచాటి జిల్లాకు మంచి పేరు తేవాలి: బాపట్ల కలెక్టర్ రంజిత్‌భాషా, ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపు



12 లో...

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న శిద్ధా రాఘవరావు దంపతులు



12 లో...

# మీ అభివృద్ధే నా లక్ష్యం

ఒంగోలు నగర అభివృద్ధికి విశేష కృషి చేస్తా
'జనం కోసం జనార్ధన్'కు విశేష ప్రజా స్పందన
'బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కరపత్రాలు పంపిణీ

## 416వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిన్న 416వ రోజు డా: శిఖీంద్ర నాద్ ఫౌండేషన్ (బాపట్ల) వారి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిష్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద నియోజకవర్గం కార్యదర్శి బండారు శ్రీనివాసరావు,అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న అవిర్భవించిన కమ్యూనిస్ట్ పార్టీ స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగపూరితమైన పోరాటాలను నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఎఐటియుసి నాయకులు వి. శ్రీనివాసరా వు,నాగరాజు, అమ్రీహ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తిశ్రద్ధలతో దత్త జయంతి వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక వీర రాఘవపేటలో వేంచేసియున్న శ్రీ శిరిడి సాయి బాబా వారి దేవాలయంలో మంగళవారం దత్త జయంతి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు మల్లెల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ చండీ నవాక్షరీ పీఠాధిపతి మురళీ కృష్ణ శివాచార్యస్వామి పర్యవేక్షణలో ఉదయం ఎనిమిది గంటల నుండి పుణ్య దంపతులు చేత దత్త హెూమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళా భక్తులు చేత ఆనఘ వ్రతములు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈ వ్రతాలు చేసిన వారికి వివాహ, ఆర్థిక, ఆరోగ్య, మానసిక సమస్యలు తొలగిపోయి కష్టాలు నుండి విముక్తి పొందుతారని ఆయన తెలిపారు. దత్త జయంతి సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు, కార్యదర్శి దివి రాంబాబు సహకారాలతో జరిగింది.

# కట్టు కథలు ప్రచురించి శునకానందం పొందవద్దు



రేపల్లె మేజర్ న్యూస్:రాజకీయాలలో క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉందని అసత్య కథనాలతో శునకానందం పొందవద్దు అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు హితవుపలికారు. ఇటీవల తన రాజకీయ దైనందిన కార్యక్రమాలను వక్రీకరిస్తూ కొన్ని పత్రికలు వార్తా కథనాలు ప్రచురించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. తన స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తాను ఓడిపోయినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనకు ఉన్నత పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. రాజకీయాలలో తనకు లభించిన సముచితస్థానం ప్రజలందరిదని అన్నారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే వ్యక్తినని చెప్పారు. నియోజకవర్గ అసెంబ్లీ సీటు వ్యవహారంలో తాను ఎంపీగా ఉండటం, సామాజిక సమీకరణాలు ఇతర అంశా లను పరిగణనలోకి తీసుకుని అధిష్టా నం డాక్టర్ ఈవూరు గణేష్ ను సమన్వ యకర్తగా నియమించిందన్నారు. డాక్టర్ గణేష్ ను గెలిపించేందుకు నియోజకవర్గంలోని వైసీపీ నాయకత్వం సిద్ధంగా ఉందన్నారు. అధిష్టాన నిర్ణయాన్ని తాను విభేదించినట్లు వ్రాయటం కరెక్టు కాదన్నారు. ఇటీవల చెరుకుపల్లిలో ఉపాధ్యాయులు నిర్వహించిన సమావేశంలో సందర్భానుసారంగా నేను మాట్లాడిన మాటలను సంభందం లేని అంశాలతో లింకుపెట్టి మాట్లాడటాన్ని ఖండించారు. తన సామాజికవర్గానికి చెందిన పెద్దలు కూడా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని, రాజకీయాలకు కులంరంగు అపాదించొద్దని సూచించారు. నియోజకవర్గంలో అధిష్టానం నియమించిన అభ్యర్థి విజయానికి పార్టీ శ్రేణులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణ మూర్తి,మార్కెట్ యార్డు చైర్మన్ దేవగిరి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా పేదలకు ప్రేమ విందు మరియు దుప్పట్ల పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రెండో వార్డ్ క్రిస్టియన్ పేట, క్రైస్ట్ నగర్ సోషల్ మీడియా సభ్యులు రాజేష్ జెరూసన్ మరియు రత్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి క్రిస్మస్ స్టార్ వద్ద పేదలకు ప్రేమ విందు మరియు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాదిగా పేద ప్రజలు ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, చీరాల డిఎస్పి ప్రసాద్ రావు హాజరైనారు. మాజీ ప్రధాని దేవ గౌడ చార్టెడ్ అకౌంటెంట్ నత్తల డేవిడ్ పేద ప్రజలకు భోజన ఏర్పాట్లు మరియు అందరికీ దుప్పట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మనకు కలిగిన దానిలో కొంత పేదలకు పంచడం, ఎందువలన నీ పొరుగు వారిని ప్రేమించడం అనే బైబిల్ సూక్తులకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు ఇటువంటి కార్యక్రమాల కు మా వంతు సహాయం తప్పకుండా ఉంటుందని సమాజానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంత అవసరమని నిర్వాహకులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో పర్లి సునీల్ కుమార్, పాల్ రాజ్ కుమార్, బెనర్జీ మీనన్, యు సుందర్, మరియు రాజేష్ జెరూసన్, రత్నబాబు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన యూత్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## 99 నాట్ అవుట్ సిపిఐ పార్టీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా వాడవాడలా నిర్వహించారు. ముందుగా సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా వేడుకజరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బాపట్ల జిల్లా సమితి సభ్యులు శ్రీధర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ 99 వ సంవత్సరము ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో నిరుపేదల కోసం అనేక పోరాటాలు చేసి భూమి లేని వారికి భూ పంపిణీ చేయించి, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు, పోడు భూముల పోరాటం, పేదల కోసం పుట్టిన సిపిఐ పార్టీ వారి పక్షానే నేటికి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ పేదవాడికి అండదండలుగా సిపిఐ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. కూడు, గూడు,గుడ్డ పేదవానికి అందే వరకు సిపిఐ పార్టీ నిరంతరముగా పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుండి కనకా రెడ్డి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి, బక్క వెంకట రామ కృష్ణారెడ్డి పట్టణ కార్యదర్శి, అమాలి వర్కర్స్ యూని యన్ నాయకుడు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, ఏఐటి యుసి నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ఆటో వర్కర్స్ యూనియన్ లీడర్ షేక్ జిలాని, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మామిడి బత్తుల గని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తనయుడు పుట్టినరోజు వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు డాక్టర్ మేరుగ చందన్ నాగ్ పుట్టినరోజు వేడుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున గారి నివాసం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా జరిగింది చిన్న వయసులోనే యువజన విభాగం అధ్యక్షులు ఎదిగి తండ్రికి తగ్గ తనయుడు లాగా బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ యువతకి దిక్సూచి గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి శుభ పరిమాణం అని వైసిపి నాయకులు అన్నారు ఈ వేడుకలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షేర్ శ్రీనివాసరావు, , కనపర్తి మోహన్ రావు, ఎస్ వేంకటేశ్వర రావు, మాతంగి రత్న కుమార్, తొడిటి రత్నాకర్, కూచిపూడి మోషే, చిలక ప్రకాశం, అమిరీసెట్టి శ్రీధర్ మరియు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం ఉదయం భట్టిప్రోలు సమీపంలో చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలోనున్న జాతీయ రహదారిపై ఉదయం సుమారు 9 45 గంటలకు భట్టిప్రోలు నుండి చెరుకుపల్లి వెళ్లే రహదారి మార్గంలోనున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద AP07AD 5428 నెంబరు గల ద్విచక్ర వాహనదారుడు భట్టిప్రోలు వైపు నుండి చెరుకుపల్లి వైపు వెళుతూ ఉండగా, AP07AD 0674 నంబర్ గల మోటార్ సైకిల్ నడుపుతున్న దివి మోహనకృష్ణ ఐలవరం నుండి భట్టిప్రోలు వైపు వ స్తుండగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద ఎదురెదురుగా వేగంగా వచ్చిన రెండు మోటారు సైకిళ్ళు ఢీకొనగా %ూ 07ూణ% 0674 మోటార్స్ సైకిల్ నడుపుతున్న దివి మోహన్ కృష్ణ క్రింద పడిపోయాడు.అతని తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ లో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## అంగన్వాడీలు వినూత్న ప్రదర్శన



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: అంగన్వాడీ వర్కర్లు గత 15 రోజులుగా చేస్తున్న ఆందోళనను మంగళవారం వినూత్న ప్రదర్శన నిర్వహించారు.వేమూరు మెయిన్ రోడ్ లో ప్లేట్లు మోగిస్తూ తమ ఆందోళన వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ మొర ఆలకించటం లేదని,ఈ విధంగానైనా తమ గోడు జగన్మోహన్ రెడ్డికి వినిపించాలని ప్లేట్లు మోగిస్తూ ఆందోళన చేపట్టారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల మండల అధ్యక్షురాలు బసవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగాను ఆదర్శంగా తీసికోవాలి



నగరం, మేజర్‌న్యూస్: పేదల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన స్వర్గీయ వంగవీటి మోహనరంగాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసికోవాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లో స్వర్గీయ వంగవీటి మోహనరం గా 35వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చారు. పలువురు నాయకులు మాట్లాడు తూ పేదల ఇళ్ళ పట్టాల కోసం దీక్షలో వున్న రంగా ప్రత్యర్థుల చేతిలో హత్య చేయబడ్డాడని అన్నారు. తొలుత రంగా చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, పిఏసీఎస్ చైర్‌పర్సన్ మత్తి రవికుమార్, సిహెచ్‌విఎస్ఎస్ ప్రసాద్, నిర్వాహకులు నాగం రంగా (శ్రీనివాసరావు), కాపు సామాజిక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభించిన 'బూచేపల్లి'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట ద్వారా గ్రామీణ స్థాయిలో వివిధ నైపుణ్యాలు కలిగిన వారిని ఎంపిక చేసి వారిని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాదురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాదు రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా క్రికెట్, కోకో, వాలీబాల్, కబడీ, బ్యాట్మింటన్ ఆటలను నిర్వహించటం జరుగుతుందన్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుండి 3280 అడుగుల జాతీయ జెండాతో అన్ని పాఠశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.జాలిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, చైర్మన్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఉల్లాసంగా ఆడుదాం ఆంధ్రా: మంత్రి సురేష్, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మార్కాపురం గడియార స్తంభం సెంటర్ వద్దగల వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతంరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ , ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ మీనరాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తరువాత క్రీడలలో పాల్గొనే ఆటగాళ్లతో ముచ్చటించారు.అనంతరం మార్కాపురం పట్టణ మున్సిపాలిటీకి మంజూరు అయిన 3 నూతన సెప్టిక్ ట్యాంక్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్లు, ఎంపీడీఓ, ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఇంఛార్జిలు, వార్డ్ అధ్యక్షులు సభ్యులు ,అనుబంధ సంస్థల అధ్యక్షులు, సభ్యులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## హైకోర్టు తీర్పునూ వక్రీకరించారు

### డీఈఓ అవినీతిపై విచారణ జరిపించండి

### జిల్లా కలెక్టర్‌కు ఎస్సీ, బీసీ నేతల ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తప్పుడు రోస్టర్ పాయింట్లలో ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీకి అనుమతి మంజూరు చేసిన డీఈఓ వివి సుబ్బారావు అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమారుకు ఫిర్యాదు చేశారు. మంగళవారం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాటికలపూడి జయరామ్, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్యలు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో భర్తీ చేస్తున్న ఖాళీలన్నీ ఎగ్జిస్టింగ్ వేకెన్సీలని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా పాఠశాలల్లోని టీచర్ల రిటైర్మెంట్ మరియు మరణం ద్వారా ఈ ఖాళీలు ఏర్పడినట్టు వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, తమ పాఠశాలల్లో రిటైర్మెంట్, మరణం ద్వారా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరాయన్నారు. తగినంత మంది విద్యార్థులు లేని కారణంగా పోస్టులు భర్తీ చేయలేమనే సాకు చూపి ప్రభుత్వం ఖాళీల్ని భర్తీ చేయలేదన్నారు. జయరాం, సుజన్, అంజయ్యలు ప్రస్తావించిన అన్ని విషయాలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నోట్ చేసుకున్నారు. డీఈఓ సుబ్బారావుని పిలిచి, హైకోర్టు జడ్జిమెంట్, ఎగ్జిస్టింగ్ వేకెన్సీల రోస్టర్ పాయింట్లు, భర్తీ కొరకు ఎంపిక చేసిన రోస్టర్ పాయింట్లపై వివరణ తీసుకుంటానని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి జయంతోత్సవం సందర్భంగా అమ్మవారికి తండులాభిషేకం అర్చనాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పోతులూరి శివ బ్రహ్మాచార్యులు, ఇంకొల్లు మధుసూదనాచార్యులు, దేవాలయ ధర్మకర్త స్వర్ణ దుర్గా, శ్రీనివాసులు, స్వర్ణ రాజ్యలక్ష్మి, ఒంగోలు నగర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మోటే భాస్కర్, పెరమణ, కమలాకర్, ప్రదీప్ శాస్త్రి, వంకేశ్వరం, గోవిందు, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పందిటి శ్రీనివాసులు, పాలెపు వెంకటేశ్వర్లు, ఏలూరి ఉపేంద్ర అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ధన రూపేణ ధాన్య రూపేణ సహాయం అందించిన వారికి శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## పేదల సంక్షేమమే తెలుగుదేశం లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి

### కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేత

పర్చూరు, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సంక్షేమానికి సభ్యత్వం ఓ వరంగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో అనంతవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి ని కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల ఎస్సీ కాలనీకి చెందిన సౌరబ్ మృతి చెందారు. ఆయన కుటుంబానికి సభ్యత్వ నమోదు ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయలను శ్యాసన్ సతీమణి అరుణ కు అందేలా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే ఏలూరి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించి తోడ్పాటుగా నిలిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. అధినేత చంద్రబాబు, లోకేష్ కృషి ఫలితమే ప్రమాద బీమా పెద్దదిక్కు కోల్పోయిన పేదల కుటుంబాలలో కొంతమేర వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి. తారక రామారావు, వంశీ ,సుబ్బారావు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



## జగన్ అడ్డగోలు నిర్ణయాలతో మోసపోయిన ఎమ్మెల్యేలు

**మొదటి పేజీ తరువాయి** పేర్కొన్నారు. రేపు ఓట్లు అడగడానికి ఏ విధంగా ప్రజల్లోకి వెళ్తారో చూడాలన్నారు. రిలయన్స్ అంబానీలే జగన్ తండ్రి వైఎస్ఆర్ మృతికి కారకులని చెప్పి రిలయన్స్ మాల్ లు, పెట్రోల్ బంక్ లు, వారి సంస్థలపై దాడులు చేయించారన్నారు. అధికారంలోకి రాగానే రిలయన్స్ వ్యక్తి పరిమళ అంబానీకి ఎంపీ టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. ఎత్తుకొని పెంచిన చిన్నాన్న పట్ల జగన్ వ్యవహార శైలి అందరికీ తెలిసిందే. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని చంపిన కజిన్ కి ఎంపీ హోదా కల్పించారన్నారు.

**ఎంతవరకు సబబు?**

ముద్దాయిలను జగన్ రక్షిస్తున్నాడు. వివేకా కుమార్తె సునీత తమకు రక్షణ కావాలని వాపోయింది. వారిపైన కూడా కేసులు పెట్టి వేధించాడు. కడప ప్రజలు ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కడపలో శంఖుస్థాపన చేసిన కడప స్టీల్ ఫ్యాక్టరీ పునాది రాయికే పరిమితమైంది. కడప జిల్లా రాజంపేటలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే దిక్కులేదు. కృష్ణ, తుంగభద్ర నీటి వాటా హక్కుల్ని ఇతర రాష్ట్రాలకు ధారాదత్తం చేసి నీటి వాటాల్లో రాయలసీమ ప్రజలకు ద్రోహం చేశారు. సొంత తల్లికి, చెల్లికి ద్రోహం చేసిన వ్యక్తి జగన్. జగన్ వదిలిన బాణాన్ని అని చెప్పుకున్న షర్మిలకు అన్యాయం చేశాడు. రాష్ట్ర ప్రజలకే కాదు కుటుంబ సభ్యులకు కూడా ఆయన అంటే భయం. తండ్రి ఆత్మగా పిలవబడే కేవీపీ రామచంద్ర, సూరీడు తదితరులు కనుమరుగుకు కారణం జగన్. జైల్ మెట్ మోపిదేవి వెంకటరమణ పరిస్థితిని అందరూ చూస్తున్నారు.

**రామకృష్ణారెడ్డిని తరిమేశారు!!**

జగన్‌ను నమ్ముకొని ఐదారు అమరావతి కేసుల్లో ఇరుక్కిని జగన్ ప్రాపకం కోసం వెంపర్లాడిన ఆళ్ల రామకృష్ణారెడ్డిని టికెట్ లేదని తరిమేశారు. అనేకమంది ఎమ్మెల్యేలు ఈయనను నమ్మి మోసపోయామని అనుకుంటున్నారు. ఎంతమందిని ట్రాన్స్‌ఫర్ చేయబోతున్నాడో తెలియదు. రాజకీయాలకు అర్థాలే మార్చేశాడు. తయారయ్యే మద్యం, అమ్మబోయే మద్యాన్ని కూడా తాకట్టు పెట్టి వడ్డీకి డబ్బులు తెచ్చుకున్నాడు. నాసిరకం మద్యం తాగించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడాడు.

**ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచే పరిపాలన**

టీడీపీ తయారు చేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుండే పరిపాలన చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం పరిపాలన చేసే సెక్రటేరియేట్ కట్టింది టీడీపీ ప్రభుత్వమే. మూడు రాజధానులన్నావు నిర్మాణంలో మూడు అంగుళాలు కూడా ముందుకు పోలేదు. రైతు భరోసా కింద సంవత్సరానికి 12,500లు ఇస్తానన్నావు, రూ.7,500 లు ఇస్తున్నావు. రూ.5,500 ప్రతి సంవత్సరం ఎగ్గొడుతున్నావు. ఈ 5 సంవత్సరాల్లో 27,500 ఒక్కో రైతులకు బాకీ పడుతున్నావు. రాగానే 3 వేలు పింఛన్ ఇస్తానని చెప్పి నాలుగేళ్ల తరువాత ఐదేళ్లకు ఇవ్వబోతున్నావు.

**రాబోయే రోజుల్లో ఐపీఎస్‌లు కూడా..**

జగన్మోహన్ రెడ్డిని నమ్ముకొని శ్రీలక్ష్మి, రాజగోపాల్, ఆచార్య లాంటి అనేకమంది ఐఏఎస్‌లు జైళ్లకు వెళ్లారు. జైలుకు వెళ్లకుండా కేసులు ఎదుర్కొన్నవారు ఐదారుగురు ఉన్నారు. ఆనాడు ఐఏఎస్ లే ఉన్నారు. రేపు ఐపీఎస్‌లు కూడా అత్యధికంగా ఉండబోతున్నారని గుర్తు పెట్టుకోవాలి. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా రూ. 43 వేల కోట్లు దోచేశారు. 16 నెలలు జైల్లో ఉన్నారు. ప్రభుత్వంలో ఏ ఫైలు కూడా కరెక్టుగా నడవడం లేదని ఆరోపించారు.

## బాలినేని వ్యూహం ఏమిటి?

**మొదటి పేజీ తరువాయి** సత్యంగా మారుతుంది. ఇదే తరహా రాజకీయాలు బాలినేనికి 2019లోనూ ఎదురైనాయి. నాడు కూడా గిద్దలూరు నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా సాగింది. కానీ చివరికి ఒంగోలు నుంచి పోటీ చేశారు. ప్రస్తుతం అదే స్టాటజీ నడుస్తున్నప్పటికీ ఒంగోలు నుంచి ఈ సారి పోటీ చేయాలంటే అనేక అడ్డంకులు ఏర్పడ్డాయి. అందులో ప్రధానమైంది 25 వేల మందికి ఇళ్లపట్టాలు అనేది బాలినేనిపై నమ్మకానికి సంబంధించింది కాగా ఒంగోలు భూ కుంభకోణం అనేది అవినీతి మరకగా మారింది. వీటిని అధిగమించాలంటే ప్రభుత్వం నుంచి అవుట్ అండ్ అవుట్ సహకారం కావాలి. కానీ ఆ స్థాయిలో సహకారం అనేది ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో బాలినేనికి కష్టమనే చర్చ నడుస్తుంది. దీంతో ఒంగోలులో బాలినేని పోటీ చేయాలంటే ఈ అడ్డంకులను ఎదుర్కోవాలి. ఒక వేళ వైకాపా అధిష్టానం బాలినేనిని స్థాన చలనం చేస్తే ఒంగోలు నియోజకవర్గంలో బాలినేనిని నమ్ముకున్న క్యాడర్ పరిస్థితి దారుణంగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి రాజకీయ వ్యూహాన్ని బాలినేని ఎలా ఛేదిస్తారనేది ఇప్పుడు అయన ముందు రాజకీయ సవాళ్లుగా మారాయి. వైకాపా అధిష్టానంలోని కొందరు పెద్దలు సర్వేల ఆధారంగా బాలినేనిని గిద్దలూరు నుంచి పోటీ చేయించేందుకు రంగం సిద్దం చేసినట్లు సమాచారం. ఈ మేరకు అనధికారిక సమాచారం సైతం గిద్దలూరు వైకాపా క్యాడర్‌కు అందింది. దాదాపుగా బాలినేని శ్రీనివాసరెడ్డి రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు వైకాపా అభ్యర్థిగా బరిలో ఉంటారనేది బహిరంగ రహస్యంగా ఉంది. బాలినేని తనను నమ్ముకున్న క్యాడర్ కోసం ఒంగోలు స్థానం కోసం పట్టుబడుతారా లేక తన రాజకీయ భవిష్యత్తు కోసం గిద్దలూరు వైపు మొగ్గు చూపుతారా అనేది ఆయన ముందు ఉన్న సంకట పరిస్థితి.

## అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర ప్రారంభం



వెలిగండ్ల,మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని యువతకు మరింత భరోసాను నింపుతూ క్రీడా స్ఫూర్తిని పెంపొందిం చేందుకు తోడ్పాటు ఇచ్చే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని గుడిపాటిపల్లి సర్పంచ్ కటికల రిబ్కావెంకతరత్నం అన్నారు నేడు గుడిపాటిపల్లి కేఏఎం హై స్కూల్ గ్రౌండ్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు, నోడల్ ఆఫీసర్ అయినటువంటి తహసిల్దార్ వాసు సార్ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు క్రీడా సభ్యులు వాలంటీర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనరు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన గిద్దలూరు మండల ఎంపీపీ



గిద్దలూరు,మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం కృష్ణం శెట్టి పల్లె గ్రామపంచాయతీలో ని కె.వి.ఆర్ జడ్పీ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సభలో గిద్దలూరు మండల ఎంపీపీ కడప లక్ష్మి మాట్లాడుతూ.. మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆటల్లో ప్రతిభ ఉన్న వారిని మరింత సానపట్టేందుకు అడుగులు ముందుకు వేస్తున్నాం-మన జగనన్న ప్రభుత్వం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ ,గిద్దలూరు ఎక్స్ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ దాసరి ఎలిజబెత్,ఎంపీటీసీ నరాల వెంకటసుబ్బమ్మ ,గిద్దలూరు మండల పార్టీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి , గిద్దలూరు మండల జెసిఎస్ కన్వీనర్ బి ఓబుల్ రావు ,గిద్దలూరు వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు ఈదుల పాండురంగా రెడ్డి,నరాల లక్ష్మిరెడ్డి,దాసరి అబ్రహం, ఎంపీడీఓ హేమలతా దేవి , ఏ పీ ఓ రమణి , మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జింక వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ సచివాలాయ సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర అవగాహన క్రీడా ర్యాలీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తర్లు పాడులో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులతో గ్రామ పురవీధులలో ఎంపీపీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ భూలక్ష్మి, మండల స్థాయి నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్.కె.అబ్దుల్ హమీద్, ఎంపీడీవో ఎస్.నరసింహులు, మండల రెండవ విద్యాశాఖ అధికారి అచ్చిత సుబ్బారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్, పిడి చెంచునాయుడు, గ్రామ సర్పంచ్ పల్లె పోగుల వరాలు, వైస్ ప్రెసిడెంట్ వెన్న పెద్ద సత్యనారాయణ రెడ్డి, మండలకో ఆప్షన్ సభ్యులు ఎస్.కె.అక్బర్ అలీ, మల్లికార్జున రెడ్డి, కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మెట్టమెదటిసారి ఆటల పండుగ ఆంధ్రప్రదేశ్ లోనే



రేపల్లె, మేజర్‌న్యూస్: దేశంలోనే మొట్టమొదటిసారి ఆటల పండుగను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు అన్నారు. మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిచోట అడుదాం ఆంధ్ర పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని వారిలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించా లని ఆయన కోరారు. దేశం లోనే మెట్టమెదటిసారి ఆటల పండుగను తీసుకొచ్చిన ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ యువత ఆటల్లో రానించే విధంగా వారికి ప్రభుత్వం తరపున ఇలాంటి పోటిల ద్వారా వారి లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఆటల వలన శరీర వ్యాయామం కలిగి అరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.బి.ఎస్.హెలీ షారోన్, పట్టణ ప్రథమ పౌరురాలు కట్టమంగ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశి విశ్వనాధ్ గుప్తా, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవగిరి సాంబశివరావు, పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మోపిదేవి**

## క్రీడలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రోత్సహించాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: క్రీడలనుగ్రామీణ ప్రాంతాల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో అశోక్ బాబు మాట్లాడుతూ క్రీడలు మానసికల్లోసానికి ఎంతగానో దోహదపడతా య న్నారు, ముఖ్యంగా యువకులు సెల్ఫోన్ల మోజులో పడి క్రీడలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారని,వారిని తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. ఆ ఉద్దేశంతోనే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పా టు చేసినట్లు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి గాజుల హేమలత,ఎంపీపీ యల్లమాటి మోహనరావు,వైస్ ఎంపీపీ షేక్ బాజీ,మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు,పిఎసిఎస్ అధ్యక్షులు గాజు ల భాను ప్రకాష్,ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ, తహసీ ల్దారు నాగరాజు,వివిధ శాఖల అధికారులు,పంచా యతీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం



వెలిగండ్ల మేజర్‌న్యూస్ మంగళవారం మండల కేంద్రమైన వెలిగండ్లలో ఎంపీడీవో సుకుమార్, ఎంపీపీ రా మన మహలక్ష్మి, వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు సర్పంచ్ సురేష్ బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ రా మన మహాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని 16 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల యువతి యువకుల కోసం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది తెలిపారు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం తో మానసిక ఉల్లాసం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి రా మన తిరుపతిరెడ్డి, ఎంపీడీవో తాతపూడి సుకుమార్, వైనాగూర్ యాదవ్, వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మేడం ఆదిరెడ్డి, దేవ సహాయం, పోలా సుబ్రహ్మణ్యం, తరతర వైఎస్ఆర్ పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉత్సాహవంతమైన క్రీడాకారులు అందరూ సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను రాష్ట్రస్థాయి వరకు తీసుకెళ్లి గుర్తింపు పొందాలని గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్ర వ్యాప్త క్రీడా మహోత్సవం అన్నారు. దేశచరిత్రలో మునెపెన్నడూ లేని విధంగా క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. వ్యాధులను పారద్రోలడంలో వ్యాయామం, క్రీడలది ముఖ్య పాత్ర అన్నారు. ఆడుదాం ఆంధ్రా అనే క్రీడా పండుగ కార్యక్రమం ద్వారా క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యువతకు నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి పెట్టడమే కాకుండా వారికి క్రీడలపై ఉన్న ఆసక్తి, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు జగనన్న కృషి చేస్తున్నారన్నారు. ఆడుదాం అంధ్రా టాలెంట్ సెర్చ్ ఆపరేషన్ అని, చెన్నై సూపర్ కింగ్స్ ప్రైమ్ వాలీబాల్, మరియు ప్రొ కబడ్డీ లీగ్ వంటి అగ్ర ఫ్రాంచైజీలు, పి.వి. సింధూ, కిదాంబి శ్రీకాంత్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు, ఏపీ స్పోర్ట్ అసోషియేషన్లతో పాటు అట్టడుగు స్థాయి నుండి క్రీడాకారులను గుర్తించి వారి భవిష్యత్ క్రీడా ప్రయాణానికి వారి మార్గదర్శకత్వం రాష్ట్ర ప్రభుత్వం వహిస్తుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రూ.12 కొట్ల రూపాయల మేర ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన, ఉత్సాహవంతులైన క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచి, ఆడుదాం అంద్రా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నా పిలుపునిచ్చారు.

## క్రీడలతో ప్రతి ఒక్కరిలో ఆనందం ఆరోగ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి క్రీడల వల్ల ఆరోగ్యం, ఆనందం కలుగుతుందని ఎంపీపీ యారం వనజ అన్నారు. కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ లో అడదాం ఆంధ్ర కార్యక్రమంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ విద్యార్థులతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ,మానసిక ఉల్లాసం కోసం అడదాం ఆంధ్ర కార్యక్రమంను ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మనవారిపాలెం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి కమల,సూపర్టెండెంట్ ఫైజుద్దీన్, కార్యదర్శులు పద్మావతి, సునీత,సుబ్బారావు ,జాషువా క్రీడాకారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన బొర్రా



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అని జిల్లా పరిషత్ సభ్యులు బొర్రా లక్ష్మి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అద్భుతమైన ప్రభుత్వ కార్యక్రమం అని, యువతకు స్ఫూర్తిదాయక అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి, ప్రతి ఆటగాడు అందిపుచ్చుకోవాలని అన్నారు. కార్పొరేట్ స్కూల్స్ లో యువతకు స్పోర్ట్స్, వ్యాయామం అనే అర్థం తెలియని పరిస్థితుల్లో ప్రభుత్వం ఇలాంటి పథకాన్ని ప్రవేశపెడతం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలూరి పద్మ, మండల పరిషత్ సభ్యులు కొమర భత్తిని మరియమ్మ మస్తాన్ రావు, పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం, క్రీడలతో అనారోగ్య సమస్యలు దూరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: క్రీడలు ,వ్యాయామంతో ప్రజలలో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని తసీల్దార్ కేశవ నారాయణ అన్నారు. మండల కేంద్రం కర్లపాలెం ఎం వి రాజుపాలెంలో అడదాం ఆంధ్ర కార్యక్ర మంను కేశవ నారాయణ ప్రారంభిం చారు. ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల లో భాగంగా ఎంవి రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి , ఎంపీటీసీ ఆసిఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యా యుడు సుబ్బారెడ్డి, ఎం.కృష్ణారెడ్డి , క్రీడాకారులు, వాలంటీర్లు ఉన్నారు.

# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత వంగవీటి







రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల కుటుంబాలు వెలుగులు నింపిన మహానేత వంగవీటి మోహన రంగా అని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు మంగళవారం వంగవీటి మోహన్రంగా 35 వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద వంగవీటి, వడ్డీ సావిత్రి గణేష్ ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రంగా ఓ వ్యక్తి కాదని ఆయన మహాశక్తి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల వెంట నేనున్నానంటూ వారి సమస్యల పరిష్కరించి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప నాయకుడన్నారు. రంగా చనిపోయి 35 సంవత్సరాలైనా ఆయన పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేదల కోసం అహర్నిశలు పనిచేసిన రంగా అడుగుజాడల్లో యువత నడిచి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, తాత ఏడుకొండలు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పేద బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించిన వ్యక్తి వంగవీటి**

నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా తన ప్రాణాన్ని అర్పించిన నేత వంగవీటి మోహన రంగా అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. మంగళవారం వంగవీటి మోహన్రంగా 35 వర్ధంతి పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాపు నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బడుగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా అని జిల్లా పరిషత్ సభ్యులు జై గౌడ్ బహుజన సంఘం జాతీయ అధ్యక్షులు బొర్రా శ్రీనివాసరావు ప్రముఖ పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు లు అన్నారు. మంగళవారం వంగవీటి రంగ 35వ వర్ధంతి సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. పారిశ్రామికవేత్త మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగ అందరి హృదయాల లో చెరగని ముద్ర వేసుకున్నారని అలాంటి వ్యక్తికి ప్రస్తుతం సమాజంలో దొరకడం అరుదు అన్నారు.

**బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో**

గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు పట్టణంలో బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా బలిజ సంఘం నాయకులు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బలిజ సేవా సంఘ అధ్యక్షులు ఎగటీల రంగసుబ్బయ్య ,ముద్దర్ల శ్రీనివాసులు, రవిప్రకాష్,అనప.వెంకటేశ్వరావు,ఉలాపు.బాలచెన్నయ్య,గోనుగుంట్ల.నరసింహారావు,ఎగటీల.పాండు,ముద్దర్ల శ్రీనివాసులు.నాయుడు,రాసా.బాలుడు,ఎలెం.రంగయ్యమరియు,బి .ప్రసాద్,బొల్లు.వాసు రాష్ట్ర కాపు సంఘ నాయకులు గౌరవ సలహాదారులు దుత్త బాల ఈశ్వరయ్య పలువురు బలిజ సేవా సంఘం నాయకులు మరియు ఏపి కాపు జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**నగరంలోని కాపు కళ్యాణ మండపంలో...**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కాపు కళ్యాణ మండపంలో పేదల పాలిటి పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగ 35వ వర్ధంతి కార్యక్రమం కాపు పెద్దలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తోటపల్లి రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రంగారావు, ఆలిండియా కాపు ఫెడరేషన్ అధ్యక్షులు గొర్రెపాటి అర్జున రావులు పాల్గొని మాట్లాడుతూ మోహనరావు స్ఫూర్తితో రాబవో ఎన్నికలలో కాపులు అత్యంత ముఖ్యపాత్ర పోషించాలని, జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే, యంపి సీట్లను కేటాయించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. కాపు రిజర్వేషన్లను సత్వరం పరిష్కరించి అమలు చేయాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాగిశెట్టి బ్రహ్మయ్య, వి.బానర్ అధినేత తోటకూర వెంకట్రావు, బండారు సుబ్బారావు, దండే వెంకట కృష్ణారావు, ఆరిగ మల్లిఖార్జున రావు, చెంగలశెట్టి అశోక్, తోటపల్లి సోమశేఖర్, శివ, మన్నేపల్లి నరసింహారావు, పోతంశెట్టి దుర్గారావు, పోతంశెట్టి పవన్, వైశ్య నాయకులు యం.సుబ్బారావు గుప్తా, పువ్వాడ సుబ్బయ్య, చంద్ర, కోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మడి చెరువు గ్రామంలో క్రిస్టమస్ సందర్భంగా ఐదవ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ మాజీ సర్పంచ్ ఏసేపు యూత్ లీడర్స్ జుట్టుకే ఏలియా జుట్టుకే సాల్మన్ మరియు గ్రామస్తులు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నవీన్ యాదవ్ ఎమ్మార్ కనిగిరి ఎంఆర్పిఎస్ నాయకులు జెపి రాజ్ మాదిగ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి క్రికెట్లో ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాదని ప్రతి ఒక్కరూ గెలుపును ఓటమిని సమానంగా చూసుకొని విజయం పొందాలని అందరూ మంచిగా రానించాలని వారు అన్నారు.

## చర్చల ఫలితం కోసం ఎదురుచూపులు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగనవాడి సమస్యల మీద 15వ రోజు సమ్మె బాటచేరుకోవటం జరిగినది, వెలిగండ్ల అంగనవాడి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాటల రూపకంగా ప్రభుత్వాన్ని ఏడుకోవటం జరిగినది. మంగళవారం చర్చిలో జరుగుతున్న సందర్భంగా చర్చల్లో సానుకూల స్పందన వస్తుందని ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు సిహెచ్ రఫియా అన్నారు. ప్రధాన డిమాండ్లు చర్చల్లో పరిష్కరిస్తారని ఎదురుచూస్తున్నామని వారన్నారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, ప్రాజెక్టు యూనియన్ నాయకులు పెద్దక్క ,మాధవి, మంజుల ,శైల ,అనురాధ, వెంకట లచ్చుమ్మ, తదితరుల తో పాటి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరాహార దీక్షలు ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం రేపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకొని ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ చట్టం వలన నిరుపేదలు ఎంతోమంది నష్టపోతారని అధికార పార్టీ అధినాయకత్వం ఈ చట్టాన్ని పునపరిశీలించాలని ఆయన కోరారు. ఈ దీక్షా శిబిరంలో న్యాయవాదులు పుప్పాల ఐజ్, డి.ఎస్.హరికుమార్ ,ఎన్.పోతురాజు,ఎం. వెంకటేశ్వరరావు,ఎస్. శ్రీనివాసరావు దీక్షలో కూర్చుని నిరసన తెలిపారు.

**జీవో 512 రద్దుకై న్యాయవాదులు విధుల బహిష్కరణ**

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై న్యాయవాదులు అందరూ కలిసి చేసిన తీర్మానాన్ని మం గళవారం జిల్లా జడ్జి కి వినతిపత్రం ద్వారా అందజేశారు. న్యాయవాదులు 26/12/2023 మంగళవారం నుండి 29/12/2023 శుక్రవారం విధులకు హాజరు కారని వినతిపత్రం లో తెలియజేశారు. అదేవిధంగా దశల వారీగా ఉద్యమాన్ని ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య వంతులను చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచే అతిపెద్ద క్రీడోత్సవం ‘ఆడుదాం ఆంధ్రా’ - ఆమంచి



మార్టూరు, మేజర్‌న్యూస్: దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచే అతిపెద్ద క్రీడోత్సవం ‘ఆడుదాం ఆంధ్రా’ ఊరువాడా ఘనంగా ప్రారంభమైందనీ చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహంగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారనీ అన్నారు.గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ వేదికలపై పట్టం కట్టేందుకు వీలుగా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రీడలతో మనిషికి ఆత్మస్థైర్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని గుర్తు చేశారు. తల్లిదండ్రులు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ నితిన్, స్పెషల్ ఆఫీసర్ కే.శ్రీనివాసరావు, సెక్రెటరీ తన్నీరు శ్రీనివాసరావు, రవి చంద్ర సన్నీ, ఎంపీపీ శాంతి నాయక్, రాజా నాయక్, మండల కన్వీనర్ పఠాన్ కాలీషా వలి, గడ్డ మస్తాన్ వలి, వైస్ సర్పంచ్ కాకోలు రామారావు, రాజుగారి పాలెం సర్పంచ్ ఉప్పలపాటి తిరుపతి రాజ్, వంకాయలపాటి భార్గవరావు, బీసీ సెల్ నాయకులు గంగయ్య, ఎస్కే అజీమ్, డేగరమూడి సర్పంచ్ జంపనీ వీరయ్య చౌదరి, ఇసుక దర్శి సర్పంచ్ కుమారుడు నరసింహ, ఎంపీటీసీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయునికి సత్కారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఎంతోమంది విద్యార్థులకు విద్యనందించి వారి ఉన్నతికి తోడ్పాటునిచ్చిన విశ్రాంత ఉపాధ్యాయులు పెదపూడి ఆదాము అభినందనీయుడని తెలుగు బాప్టిస్ట్ సంఘ పాస్టర్ సాంద్రపాటి యోహాను తెలియజేశారు.వేమూరు లోని బేతేలు పురం గ్రామంలో మండల పరిషత్ స్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేసిన పెదపూడి ఆదాముకు పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలోఎంతో ఎక్కువ కాలం పనిచేసి అనేకమంది విద్యార్థుల ఉన్నతికి పునాదులు వేశారని కొనియాడారు.ఆయన సత్కరించుకోవటం మాకు ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులుఆదాము మాస్టర్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు ఆదాము ఆయన భార్య విక్టోరియా దంపతులను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తెలుగు బాప్టిస్ట్ సంఘ పాస్టర్ సాంద్రపాటి యోహాను ఎస్తేరు రాణిలను కూడా సంఘస్తులు,పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంబూరు దేవదానం, చాగలమర్రి శ్రీకాంత్,పోతుల రోశయ్య, నంబూరు పేరయ్య,సంఘ పెద్దలు సంగతులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

### ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 20వ వార్డు దర్గామిట్ట, టెక్కలిపాలెం ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. తొలుత వెంకటనారాయణ బజార్ లోని జహంగీర్ మాలాంగ్ దర్గాలో ముస్లిం మత పెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు 1500 రూపాయలు జమ చేస్తామని, తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో చదివే పిల్లలందరికీ, ఒక్కొక్కరికి ఏడాది 15 వేల రూపాయలు అందించడం, ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జగుతుందన్నారు. యువత కోసం 15 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రతినెల 3 వేల రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతిచెల్లిస్తామన్నారు. రాబోయే



తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,వార్డు నాయకులు నజీర్, షాకీర్, జిలాని, బాజీ, మునీర్ జిబిరుల్ల, కరిముల్లా, నవీద్, రబ్బాని , అమీరుల్లా, షేక్ రఫీ, షేక్ మున్నా, చుండూరి శీను,చుండూరి శ్రీను, షేక్ సలాం, షేక్ రూబీ సయ్యద్ గౌస్ బాషా, షేక్ కరిముల్లా, జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, ఫాజిల్, పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం

### జిల్లావ్యాప్తంగా రెపరెపలాడిన ఎర్రజెండా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. జిల్లాలో సిపిఐ శాఖలు ఉన్న ప్రతి ప్రాంతంలో ఎర్రజెండా ఎగురు వేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ సిపిఐ జెండాను ఎగురవేశారు. అలాగే జకరయ్య హాస్పిటల్ సెంటర్లో సిపిఐ జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, సివియన్ రీడింగ్ రూమ్ సెంటర్లో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివి ఆర్ చౌదరి , అద్దంకి బస్టాండ్ సెంటర్లోని ముఠా కార్మిక సంఘం యూనియన్ కార్యాలయం వద్ద కందుకూరి సుభాన్ నాయుడు లు సిపిఐ జెండాలనువేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సిపిఐఎర్రజెండాని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఎర్రజెండా పేదల పక్షపాతి నిత్యం పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతూ ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను విభజించి మత చిచ్చు రెచ్చగొడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలు చాలా నష్టపోయారన్నారు. ఉపాధి లేక కార్మికుల రోడ్డున పడ్డారన్నారు. రైతులలో ఆత్మహత్యలు పెరిగాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు నింగికి ఎగిరాయి అన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయన్నారు. పాలకులే నిందితులకు అండగా నిలిచి,వారికి






రక్షణగా నిలుస్తున్నారు. అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని తెచ్చి పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చరిత్రలో తమకు అనుకూలంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇటువంటి జగాకోరు ప్రభుత్వాలు ఒక నిమిషం కూడా దేశాన్ని పాలించే హక్కు లేదన్నారు. అందుకే సిపిఐ ఇండియా పేరుతో 28 రాజకీయ పార్టీలను ఐక్యం చేయటంలో కీలక పాత్ర పోషించింది అన్నారు. బిజెపి ఓటమి లక్ష్యంగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు తెచ్చింది అన్నారు. బిజెపితో పాటుగా బిజెపికే అనుకూలంగా ఉన్న పార్టీల ఓటమి లక్ష్యంగా రానున్న ఎన్నికలలో సిపిఐ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ నాయకులు ఉప్పుటూరు ప్రకాష్‌రావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, నూనె మోహన్రావు,కారుమూడి నాగేశ్వరరావు,కే అంజయ్య, ఆదినారాయణ, లక్ష్మారెడ్డి, ఎంఎ సలార్, వెంకట్రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిద్దయ్య, నరసింహ, రవి, బుజ్జి, పిచ్చియ మాస్టర్, సీతయ్య మాస్టర్, ఆంజనేయులు, ఆర్టీసీ రవి తదితరులు పాల్గొన్నారు.

పేర్నమిట్టలో...ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్టలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముత్తని అంజయ్య,కైలా అజయ్, నరసింహం, పెరికల శేషయ్య, దాసరి పెదబాబు, నూక తోటి మధు, తదితరులు పార్టీ జెండాని ఆవిష్కరించారు.

## టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం ఖాయం

### మాజీ ఎమెల్యే పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం ఖాయమని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో పొత్తులో ఉన్న తెదేపా, జనసేన పార్టీల తరపున ఎవరు పోటీచేసిన గెలిపించుకుంటామని, కొంతమంది టికెట్ మాకే అని ప్రచారం చేసుకుంటున్నారని, పోటీ చేయు అభ్యర్థి విషయంలో ఇంకా ఇరు పార్టీలు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, పుకార్లు నమ్మవద్దని, అదేవిధంగా బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంను వేగవంతం చేయాలని, ఇరు పార్టీలు అధిష్టానం చెప్పినట్లు కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.



ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాయకులు మందలపు వెంకట్రావు, కాట్రాజు నాగరాజు, గురునాదం, కాళ్ల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జిలు రాఘవరెడ్డి, మధు, అంకయ్య, వెంకట్రావు, రామారావు, వెంకటేశ్వర్లు, నాగార్జున రెడ్డి, జనసేన పార్టీఐటీ కోఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మయ్య, జిల్లా ప్రోగ్రామ్ కమిటి సభ్యులు పుప్పాల రుద్ర మరియు చిరంజీవి, మండల అధ్యక్షులు కూటల ప్రసాద్ తోట రామారావు, మాధ శేషయ్య, బాషా, నాయకులు పుప్పాల పాపారావు, ఉప్పు అంజి, అంచుల వీరాంజ, స్టాలిన్, ముషా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు టిడిపి అండగా ఉంటుంది

### -ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి

మద్రిపూడి, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు చేస్తున్న నిరసనకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కొండెపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని మద్రిపూడిలో అంగన్‌వాడీల నిరసన 15వ రోజుకు చేరింది. శిభిరం సందర్శించి, నిరసనకు మద్దతు తెలిపిన



స్వామి మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చటంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అంగన్‌వాడీలకు పెద్ద పీట వేశారన్నారు. జీతాలు పెంచిన ఘనత కూడా చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. న్యాయంగా సమస్యలు పరిష్కారం చేయమని అంగన్వాడీలు అడుగుతుంటే, సచివాలయాల ఉద్యోగుల ద్వారా కేంద్రాల తాళాలు పగులగొట్టించి, స్వాధీనం చేసుకోవటం ఏమిటని ప్రశ్నించారు. మూడు నెలల్లో ఇప్పుడున్న ప్రభుత్వం దిగిపోతుందని, తరువాత మా ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చుతామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చేరెడ్డి నరసారెడ్డి, టిడిపి నాయకులు యర్రమోతుల శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ, గొంటు హనుమారెడ్డి, వెంకటరెడ్డి, మోహనరావు, బ్రహ్మయ్య, కృష్ణారెడ్డి, సిఐటియూ నాయకులు ఎం.రమేష్, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన చల్లా మురళి



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రజారాజ్యం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు చల్లా మురళికృష్ణ మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన్ను కందు కూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, గుమ్మా శివ పాల్గొన్నారు.

## పాలన మారాలంటే పవన్ రావాలి

### - 71వ రోజు 12వ డివిజన్‌లో పర్యటించిన జనచైతన్య బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీకి ఒక అవకాశం ఇస్తామంటున్నా వ్యాపారస్తులు 21వ డివిజన్‌లో మంగళవారం జనచైతన్య బృందం పర్యటించింది. 71వ రోజు డివిజన్ అధ్యక్షులు కటకంశెట్టి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య



యాత్ర 71వ రోజు ఒంగోలులోని 12వ డివిజన్ మస్తాన్ దర్గ, ఫకీర్ పాలెంలో ఇంటింటికి పర్యటిపంచారు. ఈ ప్రభుత్వంలో వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ రాష్ట్రాన్ని, మమ్మల్ని ఈ జగన్ రెడ్డి పెట్టే కష్టాలు నుండి కాపాడేది ఒక్క జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని నాయకులుతో అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆర్ కె నాయుడు ముత్యాల,పల్ల ప్రమీల,ఒంగోలు నగర జనసేన కార్యదర్శి గోవింద్ కోమలి,వీర మహిళ మాదాసు సాయి నాయుడు,28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్ మరియు జనసేన నాయకులు సుధాకర్ పసుపులేటి, మహేష్ జగతపి, సాయి, జనసేవ శ్రీనివాస్, ఉంగరాల వాసు, అవినాష్ నాయడు పర్చూరి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన డి.సి.ఎం. ఎస్ చైర్ పర్సన్



రేపల్లె మేజర్ న్యూస్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిం చడానికి గుంటూరు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి గుం టూరు జిల్లా డిసిఎంఎస్ చైర్ పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మద ర్ మంగళవారం కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇటీవల సంభవిం చిన తుఫాను ప్రభావిత ప్రాంతాలలో నష్ట పోయిన రైతులకు త్వరి తగతిన పరిహారం అందించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆమె తెలిపారు.

## వైసీపీ నుంచి తెలుగుదేశంలో చేరిక



రేపల్లె మేజర్న్యూస్: రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం పరిధి లోని కనగాల గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు షేక్ ఫయాజ్ రెహమాన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వీరికి అనగాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో షాంషీర్, ఇనావుల్, బాషా, సర్ఫరాజ్, భాను ప్రకాష్, నాగరాజు వారి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామికి లక్ష బిల్వార్చన



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బావ ట్ల పట్టణం శ్రీ శంకర విద్యా లయ వేద పాఠశాలలో జరుగుతు న్న107 వ వార్షికోత్సవంలో భాగంగా దత్త జయ ంతి కార్యక్రమంలో మధ్యా హ్నం మూడు గంటల నుండి స్వామి వారికి లక్షబిల్వ అర్చన కార్యక్రమం మంగళవారం జరిగిన ది. ఈ కార్యక్రమమునకు విద్యా ర్థులు దత్త నామం చేస్తూ బిల్వ దళాలను వీధులలో ఊరేగిం చారు. ఉదయం గోపూజ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు. రాత్రి 9:00 అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు పాఠశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శంకర విద్యాలయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ



రేపల్లె, మేజర్న్యూస్: దశాబ్దాల కాలం నుంచి ఎదురుచూస్తున్న ప్రజల కోసం పోరాడి అసువులు బాసిన పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఆనందాయకమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు .మంగళవారం పట్టణంలోని పాతపట్నం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ పేదల పక్షనా పోరాడిన రంగాను ఎవ్వరు మర్చిపోరని విద్యార్థి దశ నుంచి ఎన్నో ఉద్యమాలు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి నగరం మండల పరిషత్ అధ్యక్షులు మతి దివాకర్ రత్న ప్రసాద్, చింతల శ్రీకృష్ణయ్య, వైయస్సార్ పార్టీ పట్టణ మండల కన్వీనర్లు గడ్డం రాధాకృష్ణమూర్తి, గాదె వెంకయ్య బాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమాటాబాలాజీ, వైయస్సార్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ అల్లంశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్తా, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాదం వాసుదేవ, గరికిపాటి బానుకోటి, బండారు రామారావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవగిరి సాంబశివరావు, కౌన్సిలర్లు చదలవాడ శ్రీనివాసరావు, ఆకిశెట్టి భార్గవి నాగరాజు, రెడ్డి శివశంకర్ రావు, వీరెళ్ళ లక్ష్మీ ప్రసన్న అంజిబాబు, మీసాల మణిశ్రీ శ్రీనివాసరావు, తులసి దుర్గాప్రసాద్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తా చాటి జిల్లా కి మంచి పేరు తీసుకురావాలి: కలెక్టర్



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల జిల్లాలో ఆడుదాం ఆంధ్రా కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా క్రీడాకారులకు పిలుపుని చ్చారు. బాపట్ల పట్టణం స్థానిక మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్స్ లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి లాంఛనం గా ప్రారం భించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జిల్లాలో అన్ని గ్రామాల్లో, మండలా ల్లో, నియోజకవర్గ స్థాయిలో,జిల్లా స్థాయిలో జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్ర మంలో కోకో, కబ్బడి, వాలీబాల్, షటిల్ బాల్, క్రికెట్ ఆటలు నిర్వహి ంచడము జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థు లు, యువకు లల్లో శారీరక, మానసిక దృఢత్వం కోసం క్రీడా పోటిలు నిర్వహించ డము జరుగుతుం దన్నారు. జిల్లా వ్యాప్తంగా 45 రోజుల పాటు ఆడు దాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిం చడము జరుగుతుంద న్నారు. జిల్లాలో ఆడుదాం ఆంధ్రా కార్యక్ర మంలో 1లక్ష 34 వేల మంది క్రీడాకారులు నమోదు చేసుకున్నార న్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్ర మంలో 11వేల700 టీమ్స్ పాల్గొం టున్నాయన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారు లకు స్పోర్ట్ కిట్స్ ను పంపిణీ చేశారు. క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి మాట్లాడు తూ రాష్ట్రంలో ప్రభుత్వం పెద్దఎ త్తున క్రీడాకారులను ప్రోత్సహిం చడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో 1కోటి 20 లక్షల మందిని భగస్వా ములుగా చేయడం జరిగిందని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో ఆటలు ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో స్పోర్ట్స్ అంబాసి డర్స్ రాగాల రాహుల్, వరుణ్,శివ నాగిరెడ్డి, డి.ఎస్.డి.ఓ పాల్, డి.ఆర్. డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ రావు,డి. ఇ.ఓ రామారావు, మున్సిపల్ కమి షనర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధ శక్తులతో నిర్వహిస్తానన్నారు నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్, మేజర్న్యూస్: గెలిపించండి అవినీతి లేకుండా పని చేస్తా అన్నారు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా బాపట్ల మండలం లోని స్టూవర్టుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్. ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా గెలిపించండి అవినీతి చేయకుండా పని చేస్తా మీకు నేను హామీ ఇస్తున్నా.ప్రస్తుతం ఉన్న వైసిపి ప్రభుత్వం తో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు. తెలుదేశం పార్టీ హయాంలో స్టూవర్టుపురము లోని నిరుద్యోగులకు ఎన్నో ఉపాధి అవకాశాల కల్పన కల్పించింది. వైసిపి ప్రభుత్వములో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే మినీ మేనిఫెస్టో లోని 6 పథకాలు అములు చేస్తాం. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు చుక్కా పాల్ మరియు గాజుల కేశవ గాంధీ ఆధ్వర్యం లో సుమారు 20మంది వైసిపి కార్యకర్తలు వేగేశన నరేంద్ర వర్మ సమక్షం లో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లో చేరారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమ ములో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు లేకుండా చేయటమే వైకాపా లక్ష్యం: ఎమెల్యే మద్ధిశెట్టి



దర్శి, మేజర్న్యూస్: రాష్ట్రంలో చదువుకున్న యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా చేయటమే వై.కా.పా ప్రభుత్వ లక్ష్యం అని ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శిలోని హైస్కూల్లో నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్, డి.ఆర్. డి.ఎ, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళ వారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 12 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొ న్నాయి. ముఖ్య అధితిగా పాల్గొన్న ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ముఖ్యమంత్రి జగనన్న అన్ని నియోజకవర్గాల్లో ప్రతినెల జాబ్ క్యాలెండర్ ద్వారా జాబ్ మేళాలను ఎ.పి.ఎస్.ఎస్. డి.సి ద్వారా మెగా జాబ్ మేళాని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10వ తరగతి నుండి పిజి వరకు చదువుకున్నవారికి ఉద్యోగ అవకాశాలు ఉంటా యని అన్నారు. జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొనగా 1200 ఉద్యోగ అవకాశాలున్నాయని తెలియజేశారు. తమ నైపుణ్యాలను, ప్రతిభను, దృఢ సంకల్పము, కృషి, పట్టుదల, ఆత్మవి శ్వాసంతో ఇంటర్వ్యూల లో రాణించాలన్నారు. ఉద్యోగం రాని వారికి, నిరాశపడకుండా వారికి స్కిల్ హబ్- నైపుణ్య శిక్షణ కార్యక్రమం ద్వారా దర్శి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో అకౌంట్ ఎగ్జిక్యూటివ్ కోర్స్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అలాగే రిటైల్ అసోసియేట్ కోర్స్లకు సంబంధించి 240 మంది టార్గెట్, పిఎంకెవై 4.0లో భాగంగా వచ్చిందని అన్నారు. అందులో ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్య ఉద్దేశంఅని, ప్రతి ఒక్కరు ఉద్యోగం పొంది జీతభత్యం గురించి ఆలోచించకుండా కష్టపడి పనిచెయ్యాలని తెలియచేసిన్నారు. ఇక్కడ ఉన్న యువతీయువకులు ఈ అవకా శాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో డి.ఆర్.డి.ఎ పిడి రవి కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, ఆర్. లోకనాథం, నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సావిత్రమ్మ, నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి భరద్వాజ్, రాజారావు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళ యందు 262 మంది హాజరవగా 108 సెలెక్ట్ అయ్యారు. 22 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు. ముఖ్య అతిధుల చేతుల మీదుగా సెలెక్టయిన వారికీ ఆఫర్ లెటర్స్ను అందచేశారు.

# ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి మోహన రంగా: ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్న్యూస్: బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి, తెలుగు ప్రజలకు పరిచయం అక్కరలేని వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని రేపల్లె శాసనస భ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళ వారం మండలంలోని ఆళ్ళ వారిపాలెం పంచా యతీలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతిని కూరేటి మురళి నాగేశ్వరరావు, బండారు ప్రభు కుమార్, ఊరేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలిసి సం యుక్తంగా నిర్వహించారు. ముందుగా కనగాల గ్రామం నుండి ఆళ్ళ వారిపాలెం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ పేదవాళ్ల కోసం నిత్యం పోరాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసిన మహా నేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని ఆయన అన్నారు. మోహన రంగా మనందరం నుండి దూరమై 35 సంవత్సరాల తర్వాత కూడా నేటికీ తెలుగు రాష్ట్రాలలో రంగా విగ్రహాలను ప్రతిష్టిస్తున్నారంటే అణగారిన వర్గాల కోసం ఆయన జరిపిన అలుపు లేని పోరాట ఫలితమే అని ఆయన అన్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన నేత వంగవీటి రంగా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, జనసేన పార్టీ మత్తి భాస్కరరావు, పి కుమారస్వామి, తాత ఏడుకొండలు, ఎం ఆర్ కే మూర్తి, ఎం పృథ్వి, ఉయ్యూరు శివకృష్ణ, వీరంకి వెంకట శివ, తాతా సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర





అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలో మంగళవారం ఉదయం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి వైస్ చైర్మన్ దేసు పద్మేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హనిమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ రాష్ట్రంలోనూ అమలుపరచిన విధంగా ఆంధ్రప్రదేశ్ లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలని అన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, చైర్ పర్సన్ ఇస్తేరమ్మ, వైస్ చైర్మన్ అనంతలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, బీవీ కృష్ణారెడ్డి, అవిశన ప్రభాకర్ రెడ్డి, గూడా శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు వివిధ హోదాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం తొలగించకుండా కాలవ నిర్మాణం చేపట్టాలి

### - కమిషనర్‌తో దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ విగ్రహం తొలగించకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ కమిషనర్‌కు సూచించారు. మంగళవారం ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు నందు ప్రజల విన్నపం మేరకు కొప్పోలు వద్ద మెయిన్ రోడ్ ప్రక్కన సైడ్ కాలవ నిర్మాణం వల్ల ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించాలని, ఒంగోలు నియోజకవర్గ వైసిపి నాయకులు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పుపడుతూ సైడ్ కాలువని పాత కాలువతో డ్రైనేజీ కాలువను నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి మేరకు ఆయా ప్రాంతంలో దామచర్ల పర్యటించారు. ఒంగోలు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చూపాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్,పి వరంకటేశ్వరెడ్డి, వడ్లమూడి మునింద్ర, నడిపినేని భాస్కర్, బోడపాటి హరిబాబు, కాట్రగడ్డ రఘు,ఒంగోలు నగర కమిటీ నాయకులు మరియు డివిజన్ నాయకులు పాల్గొనడం జరిగినది.





# బడుగుల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా

### - వర్ధంతిలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఘన నివాళి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : బడుగుల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా అని జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. రంగా 35వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని రాంనగర్ వద్ద రంగా విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగా గారు అనీ, అలాంటి మహానీయుడు చూపిన బాటలో పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఏర్పాటు కాబోయే ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆర్ కె నాయుడు ముత్యాల, పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష,గంధం నరేష్,వీర మహిళ మాదాసు సాయి నాయుడు,21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు,49వ డివిజన్ అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు,33వ డివిజన్ అధ్యక్షులు హరి రాయల్,25వ డివిజన్ అధ్యక్షులు పోకల నరేంద్ర, కార్యక్రమాల కమిటీ సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, జనసేన నాయకులు తెలగంశెట్టి సుబ్బారావు, అరవింద్ బాబు ముత్యాల, బండారు సురేష్, ఆరిగ శివ, దండే సతీష్, కోట మనోహర్, భార్యెడ్డి వేణు, ఆంజనేయులు వల్లంశెట్టి, నరసింహారావు, గలగల పవన్, రాఘవ చంగళశెట్టి, భూపతి రమేష్, కర్రీ శ్రీను, కర్రీ వాసు, వాసు పసుపులేటి, కర్రీ శ్రీకాంత్,కిరణ్, అవినాష్ నాయుడు పర్చూరి,సాయి, రవీంద్ర, బన్నీ,శ్రీ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆడిన ప్రజా ప్రతినిధులు



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా ప్రతినిధులు అట విడుపుగా క్రికెట్ ఆడారు. దర్శి హైస్కూల్ గ్రౌండ్‌లో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రారంభిం చారు. కార్యక్రమం తర్వాత ప్రజా ప్రతి నిధులు సరదాగా క్రికెట్ ఆడారు. 8వార్డు కౌన్సిలర్ మేడగం మోహన్ రెడ్డి బ్యాటింగ్ చేయగా, వైస్ యంపిపి సోము దుర్గా రెడ్డి వికెట్ కీపింగ్ చేయగా మరో కౌన్సిలరు బౌలింగ్ చేశారు. క్రికెట్ ఆడుతూ చిన్ననాటి మధుర స్మృతులును గుర్తు చేసుకున్నారు.

# వంగవీటి రంగా రాజకీయ జీవితం ఆదర్శనీయం

### - వర్ధంతిలో కార్పొరేటర్ మలగా రమేష్ ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వంగవీటి మోహన్ రంగా రాజకీయ జీవితం అందరికి ఆదర్శనీయం జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్ అన్నారు. రంగా 35వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని రాంనగర్ వద్ద రంగా విగ్రహానికి మలగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కష్టపడ్డారన్నారు. ఆయన రాజకీయ జీవితం అందరికి స్ఫూర్తిదాయం అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూపతి రమేష్, సుబ్బారావు, నరేంద్ర, హరి, గంధం నరేష్, పర్చూరు అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### మున్సిపల్ కార్మికులు సమ్మె, నిరసన ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఒంగోలు నగరంలో మున్సిపల్ కార్మికులందరూ సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరం నుండి వివిధ రూపాలలో అనేక పోరాటాలు చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తూ ఒక్క డిమాండ్ కూడా నెరవేర్చలేదు మున్సిపల్ కార్మికులు అడుగుతున్నది వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్నారు. మున్సిపల్ కార్మికులందరూ పర్మిట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని మన ప్రభుత్వం అమలు రాగానే దళారీ వ్యవస్థ ఉండకూడదని చెప్పి 2019 నుండి కోవిడ్ కార్మికులు గాని చెప్పి ఒక పేరు పెట్టి కనీస వేతనాలు అమలు చేయకుండా పీఎఫ్ ఈఎస్ఐ లాంటి కోవిడ్ కార్మికుల ఆప్కాస్‌లో చేర్చకుండా అనేకసార్లు విన్నవించుకున్న ఆప్కాస్ లో చేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చాలీసాలని జీతాలతో వాళ్ళు ఎలా బతకాలి వెంటనే కోవిడ్ కార్మికులకు కనీస వేతనం 15000 ఇవ్వాలన్నారు. క్లబ్ డ్రైవర్లకు 18500 వేతనం ఇవ్వాలని పార్కులు వాటర్ వర్క్స్ స్ట్రీట్ రైటింగ్ కార్మికులకు హెల్త్ అలివేన్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యు రత్నకుమారి, కే. గోపి యూనియన్ నాయకురాలు టీ. విజయమ్మ, శ్రీలక్ష్మి, బిసుబ్బారావు, కే. వెంకటేశ్వర్లు, రంప తోటి శ్రీనివాసరావు, కాకుమాని వెంకటేశ్వర్లు, బల్ల ఏడుకొండలు, జి. నరసింహం, కే బాలకృష్ణ రాగే రాములు నూకతోటి వెంకటేశ్వర్లు మున్సిపల్ యూనియన్ పోరాటానికి పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. శేషయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు పేతురు సంఘీభావం తెలిపారు కార్మికులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన

పంగులూరు, మేజర్ న్యూస్: గత 15 రోజులుగా న్యాయమైన డిమాండ్ ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు, మంగళవారం పంగులూరు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఖాళీ ప్లేట్లు వాయిస్తూ అంగన్వాడీ డిమాండ్ లను అమలు



పరచాలని కోరుతూ, నినాదాలు చేశారు. కాళీ ప్లేట్లు వాయిస్తూ నినాదాలు చేయడంతో ఈ నిరసన ప్రజలను ఆకర్షించింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడీలు 15 రోజులుగా చేస్తున్న నిరవధిక ఆందోళనప్రభుత్వానికి ఎక్కలేదు అన్నారు. కనీసం అంగన్వాడీలతో మాట్లాడేందుకు కూడా ముఖ్యమంత్రి కి ఖాళీ దొరకటం లేదని అన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎన్ని రోజులైనా పోరాటం చేసేందుకు అంగన్వాడీల సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసి, ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే రోజులు వస్తాయని, ప్రభుత్వానికి ముప్పు రాకముందే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, న్యాయమైన వాళ్ల డిమాండ్లను అంగీకరించే వరకు ఉద్యమ ఆగదని చెప్పారు .ఈ కార్యక్రమంలో మండలము లోని అంగన్వాడీ లందరూ పాల్గొన్నారు.

# మృతులకు నివాళులు

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని వేరువేరు గ్రామాలలో మంగళవారం మృతి చెందిన ఇరువురి భౌతిక కాయాలకు వైకాపా అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి నివాళులర్పించారు.



మండలంలోని సింగరకొండ పాలెం గ్రామానికి చెందిన సురభి చిన్న సుబ్బారావు, ధర్మవరం గ్రామానికి చెందిన దేవరాల శ్రీనివాసరావు కుమారుడు రామ్ చరణ్ మృతి చెందగా విషయం తెలుసుకున్న ఇన్చార్జ్ హనిమిరెడ్డి ఇరువురి భౌతిక కాయాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇంచార్జ్ వెంట అవిశన ప్రభాకర్ రెడ్డి, సింగరకొండ పాలెం సర్పంచ్ ఎర్రిపోయిన తిరుపతయ్య స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## పేదల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ

చీరాల, మేజర్‌న్యూస్: పేద మధ్య తరగతి వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ అని కొత్తపేట మాజి సర్పంచ్ చుండూరు వాసు గుర్తు చేశారు. స్థానిక జంజనం కాంప్లెక్సులోని కాపు సంఘం కార్యాలయంలో రాధా రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో మంగళవారం మిత్ర మండలి జిల్లా అధ్యక్షుడు గోకుల కిరణ్‌బాబు అధ్యక్షతన వంగవీటి మోహనరంగ 35వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరు వాసు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగ కాపు కులానికే కాకుండా పేద, మధ్య తరగతి వర్గాల వారికి తన వంతు సేవ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు శివరాంప్రసాద్, కారంపూడి పద్మినిదేవి, పుల్లయ్య నాయుడు, రాంబాబు, నీలి కస్తూరి, కటకం చంద్రశేఖర్, పోలంకి చంద్రశేఖర్, సుబ్రమణ్యం, కృష్ణమూర్తి, చుండూరు రామకృష్ణ, సోమిశెట్టి కిరణ్, నాగలక్ష్మి తదితర కాపు నాయకులున్నారు.



## ఘనంగా ఆడుదాం-ఆంధ్ర ప్రారంభం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సంక్రాంతి సంబరాలలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆదుదాం-ఆంధ్ర కార్య క్రమాన్ని నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభించారు. స్థానిక 25వ సచివాలయంలోని యన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్, ఎఆర్‌యం హైస్కూల్, సెంటాన్స్ స్కూల్‌లో వైసీపీ నాయకులు మరియు అధికారులు మంగళవారం జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో చేసుకునే విధంగా గ్రామీణ ప్రాంతాల తో పాటు పట్టణ ప్రాంతాలలో కూడా ఆటల పోటీలను ప్రారంభించడం అభినంద నీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, శిఖాకొల్లా రామసుబ్బులు, ఆర్డీవో పి సరోజిని, మున్సిపల్ కమీషనర్ కె రామచంద్రా రెడ్డి తదితర నియోజకవర్గ అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమ్మె నిర్వహిస్తున్నామని సీఐటీయూ పట్టణ కమిటీ అధ్యక్షుడు నలతోటి బాబురావు అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ కార్మికులు సమ్మెను నిర్వహిస్తున్న తమకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ బాబురావు మాట్లాడుతూ పనికి తగిన సమాన వేతనం కార్మికులకు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుర్రా రామారావు, లింగం జయరాజు, ఎండ్లూరి సింగయ్య , నూతలపాటి రాజు, శంకర్, అల్లడి కిషోర్, దుడ్డు శ్యామల, రాంబాబు, కోటేశ్వరమ్మ, కుమారి, భూలక్ష్మి, దాసమ్మ, మరియమ్మ, సంధ్య , తిరుపతమ్మ తదితర మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## కరోనాపై టిడిపి నేతల ముందు జాగ్రత్త

చీరాల, మేజర్ న్యూస్: ఏపీలోకి మరోసారి కరోనా వైరస్ వ్యాపించిన విషయపై తెలుగు దేశం పార్టీ నియోజక వర్గ నాయకులు ముందస్త జాగ్రత్త చర్యలను ప్రజలు అందజేశారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో మంగళశారం టిడిపి నాయకులు ప్రజలకు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని



చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య సూచనల మేరకు నియోజకవర్గ పరిధిలో మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపాక హరి ప్రసాద్, గంజి పురుషోత్తం, గుద్ధంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు, గంజి పురు షోత్తం, రత్నబాబు, కర్పూరపు సుబ్బలక్ష్మి, కొమ్మనబోయిన రజని, లావణ్య, సుజాత, నారాయణమ్మ, విన్నకోట జగదీష్, హరిబాబు, శ్రీనివాసులు, కొమ్మనబోయిన నరసింహారావు, పందు, ఏడుకొండలు, రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు ప్రారంభం

### - 100 మీటర్ల త్రివర్ణ పతాకంతో ప్రదర్శన





గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సూర్య విద్యానికేతన్ విద్యాలయం విద్యార్థులచే 100 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నుండి ఆదర్శ బిడి కళాశాల వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ముళ్లపాడు రహదారిలోని ఆదర్శ బీఈడీ కళాశాల యందు ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాల పోటీలను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య హాజరై ప్రారంభించి తొలుత క్రీడా కారులతో కరచాలనం చేస్తూ క్రీడాకారులచే ఆడుదాం ఆంధ్ర ప్రతి జ్ఞభూనీ తదుపరి మాట్లడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర అనే ఐదు రకాల పోటీలు బ్యాడ్మింటన్ క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలకు శ్రీకారం చుట్టారు. గతంలో ఎన్నడూ లెని విధంగా క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు దోహదపడతాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మంచి స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ క్రీడా పోటిలు ఈ మంగళవారం నుంచి 10-2-2024 ఫిబ్రవరి వరకు 47 రోజుల పాటు జరుగును. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ పంచాయతీ వైస్ చైర్మన్లు ఆర్డి రామకృష్ణ రావు, కతా దీపికా, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, గిద్దలూరు మండల ప్రత్యేక అధికారి, భూగర్భ గనుల శాఖ విష్ణువర్ధన్, మండల తహశీల్దార్ సీతారామయ్య, గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్స్, మెప్మా సిబ్బంది, నగర పంచాయతీ కార్యాలయా సిబ్బంది, వార్డు కౌన్సిలర్, కోఆప్షన్స్ సభ్యులు, జేసిఎస్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : మండలంలోని చినారికట్ల గ్రామంలో ఎంపిపి





మోరుబోయిన మురళీకృష్ణ రిబ్బన్ కట్ చేసి, ఆడుదాం ఆంధ్ర ఆటులను ప్రారంభించారు. యువత ఉత్సా హంగా క్రీడల్లో పాల్గొ నాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటీసీ ఉడుముల బంగారురెడ్డి, సర్పంచ్ గోసుల వెలుగొండయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పిఈటీలు, వాలంటీర్లు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైసిపి నగర కన్వీనర్ నూర్జహాన్‌కు ఘన సన్మానం



పొదిలి,మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ వైసీపీ కన్వీనర్ షేక్.నూర్జహాన్, మస్తాన్‌వలి దంపతులను ప్రకాశ్ నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. వైసీపీ జిల్లా కార్యవర్గానికి ఎంపికైన పందిటి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ప్రకాశ్‌నగర్ యూత్ సమక్షంలో వీరిని ఘనంగా సన్మానించారు. క్రిస్మస్ పండగను యువత ఉత్సాహ వాతావరణంలో జరుపుకునేందుకు నూర్జహాన్ అక్క ఇచ్చిన ప్రోత్సాహమే కారణమని రవీంద్రబాబు చెప్పారు. అనంతరం శాలువా, పూలదండలతో దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్పీ బాలయ్య, సిటీబీసీ ఫాస్టర్ రెవరెండ్ తేళ్ళ జాన్ విక్టర్, ముక్కెల శ్యామ్యూల్ శేఖర్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.



## గడప గడపకు మన ప్రభుత్వం

మార్కాపురం , మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ నాగర్జున రెడ్డి అన్నారు. మంగళవారం మార్కాపురం మండలం పరిధిలోని గజ్జల కొండ సచివాలయం పరిధిలో



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ నాగర్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ పలు వీధుల్లోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగున్నర ఏళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించడం జరిగింది. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, జడ్పిటిసి నారు బాపన రెడ్డి, ఎంపీటీసీలు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## 15వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

గిద్దలూరు మేజర్‌న్యూస్ : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె గిద్దలూరు ప్రాజెక్టుల 15 రోజు కొనసాగింది. ఈరోజు కంచాలు మోగిస్తూ పట్టణమంతా ర్యాలీ చేసి నిరసన తెలిపారు. ఈ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ వీరారెడ్డి మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ అంగన్వాడీలు గత 15 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ రంగంతో చర్చలు జరప కుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అంగన్వాడి సమస్యలు పరిష్కరిం చకుంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా ఆందోళన చేస్తామని అన్నారు. అనం తరం అంగన్వాడి ఉద్యమానికి యుటిఎఫ్ శాఖ తరపున ఉద్యమ పోరాట నిధిని ఐదువేల రూపాయలు ప్రకటన చేసి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు డి స్వర్ణ ఏమున్నా వరలక్ష్మి జయలక్ష్మి రవణమ్మ కొండమ్మ మరియు సిఐటియు నాయకులు టి ఆవులయ్య యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం సత్యనారాయణ రెడ్డి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సి ఆర్ సి రెడ్డి ఆవుల రాజ్ జై చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు కోసం పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐదే

దర్శి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటు ప్రజలు కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసిన చరిత్ర సి.పి.ఐ.దేనని బోడల వీరంజనేయులు, మాడపాకుల రమేష్ అన్నారు. నియోజకవర్గంలో సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ను మంగళవారం వైభవంగానిర్వహించారు. దర్శిలోని గుజ్జులసరలాదేవి భవన్ వద్ద సిపిఐ జెండాను సీనియర్ సిపిఐ నాయకుడు బోడాల వీరాంజనేయులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ సిపిఐ నాయకులు బోడాల వీరాంజనేయులు, మాడ పాకులరమేష్ బాబు లు మాట్లాడుతూ 1917 రష్యాలో విజయవంతమైన అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ ప్రభావంతో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించిందనీ అన్నారు. సిపిఐ పార్టీ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ రైతుల కొరకు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం మహిళలల కోరకు కార్మికుల కొరకు పేద మధ్యతరగతి ప్రజానీకం కోసం మహోజ్వల పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐది అని తెలిపారు. దున్నేవానికే భూమి నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీ దని, దేశ సమగ్రత కోసం మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడు తున్న ఉగ్ర మూక లకు అడ్డుగా నిలిచింది సిపిఐ పార్టీ అని చెప్పారు. అనం తరం స్థానిక గుజ్జులా సర లాదేవి సిపిఐ కార్యాలయం వద్ద రమేష్ బాబు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి దర్శి పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కే హనుమంతరావు, ఆర్.కరుణానిధి, వి.వెంకటేశ్వర్లు, జె.గురునాథం, జె.శ్రీనివాసరావు, వెంకటస్వామి, ఎస్.శ్రీను, జగన్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన దీక్షలు

అద్దంకి, మేజర్ న్యూస్: అంగన్వాడీలు తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన దీక్షలు 15వ రోజుకు చేరాయి. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టీల్ ప్లేట్లు చేతపుచ్చుకొని శబ్దం చేస్తూ తహసిల్దార్ కార్యాలయం నుండి బంగ్లా రోడ్డు ప్రకాశం పంతులు విగ్రహం మీదుగా మున్సిపల్ కార్యాలయం, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా తిరిగి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించే వరకు తాము చేస్తున్న సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జూదాలు ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దు: ఎస్ఐ

దర్శి, మేజర్‌న్యూస్: ఆన్ లైన్ గేమ్‌లు, క్రికెట్ బెట్టింగ్, జూదలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవటంతోపాటు కుటుంబ లను కూడా నాశనం చేసుకోవద్దని ఎస్ఐ రామకృష్ణ కోరారు. లంకోజనపల్లి శివారులో కోత ముక్క ఆడుతున్న స్థావారంపై ఎస్ఐ, తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. కోత ముక్క ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.9810లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. జూదరులను కోర్టులో హాజరు పరిచనున్నట్లు పోలీసులు తెలిపారు.



## జనం మెచ్చిన ప్రజా నాయకుడు రంగా : గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: జనం మెచ్చిన ప్రజా నాయకుడు వంగవీటి మోహన్ రంగా అని ఆయన ప్రజలు శ్రేయస్సు కోసం పోరాడరని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. దర్శిలోని జనసేన పార్టీ కార్యా లయం... 35వ వర్ధంతిని గరికపాటి వెంకట్ నిర్వహించారు. రంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసి ప్రజలు హృదయాలలో ఎప్పటికి నిలిచే రూపం రంగా ది అని వెంకట్ అన్నారు. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికి ఆయన ప్రజలకు చేసిన సేవలు గుర్తుంచుకోవటం శుభపరిణామం అన్నారు. పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొని నివాళులర్పించారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

అద్దంకి, మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీ లోను, బయట పాదయాత్రలోనూ మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులందరిని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 నెలల్లో పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ ను వారం రోజుల్లో రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చే ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. మున్సిపల్ శాఖ మంత్రులు మున్సిపల్ పరిపాలన శాఖ అధికారులకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇచ్చామని పలు పర్యాయాలు సంఘాలతో విడిగాను జాయింట్ మీటింగులు జరిపిన విషయాన్ని తెలిపారు. కార్మికులను ఆప్కాస్ లో చేర్చి ఉద్యోగులుగా నమోదు చేసి పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఎత్తివేసారని, మరి ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలు, కరువు భత్యం, సరెండర్ లీవులు, గ్రాడ్యుటి పెన్షన్ ఒంటివి ఏమి అమలు చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలైన సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్, క్లాప్ ఆటోల డ్రైవర్లకు 18,500 కనీస వేతనం, వంటి అన్ని సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల నిరసన

### - జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలు 15వ రోజు సమ్మెలో భాగంగా మంగళవారం ఐ.సి.డి.ఎస్ ఆఫీసు వద్ద గరిటెలు, పళ్లాలతో మోగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి క్రిస్మస్ కానుకగా సమస్యలను పరిష్కరిస్తారని భావించమని, నేడు జరిగే చర్చలలో అయిన సానుకూలంగా స్పందించి సమ్మెని పరిష్కరించాలని కోరారు. లక్షమంది అంగన్ వాడీల కొర్కేలను పట్టించుకోక పోతే జగన్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని వేతనాలు పెంచడమే పరిష్కారం అని రోజుకి 8 గంటలకు పైగా పనిచేస్తున్న అంగన్ వాడీలను కార్మికులుగా గుర్తించి పిఎఫ్, ఈ.ఎస్.ఐ, కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. ఈ సభకు యూనియన్ నాయకురాలు తిరపతమ్మ, విశ్వవాణి అధ్యక్షతన వహించగా సిఐటియు దరిశి, ముండ్లమూరు నాయకులు సందు వెంకటేశ్వరరావు, బోడపాటి హనుమంతరావు, తాండవ రంగారావు, ప్రశాంతి, మల్లేశ్వరి, మాధవి, వెంకటరమణ, దయామణి, చైతన్య భారతి, నాగమణి, బాలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.





## 50 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 50 మంది యువకులు మంగళవారం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్నభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం సందర్భంగా పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణ అల్లవరం, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ రక్ష రామయ్య, మమతా నాగిరెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతి, యువకులు రాజకీయాల్లోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ యువకులకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని రానున్న ఎన్నికల్లో యువతకు 30 శాతం ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ, నేడు మాట తప్పి పకోడీలు అమ్ముకొని జీవించమని మాట్లాడటం దుర్మార్గమైన చర్యని, యువకులందరూ దేశంలోనే మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమించాలని అలాగే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన అస్తవ్యక్తంగా తయారైందని రాష్ట్రం అప్పులు కుప్పగా మారిపోయిందని రానున్న ఎన్నికలలో యువకులు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండి కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం కృషి చేయాలని వారు కోరారు. ప్రతాపరెడ్డి, సుదర్శన్ రెడ్డి, షేక్ రసూల్, గోపి, హేమంత్, నాగిరెడ్డి, జనార్ధన్, 50 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బిఆర్ గౌస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏటూరి శివార్జున్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్, రవి, కృష్ణారెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాల పర్మినెంట్ కోసం మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు గిద్దలూరు మండలం కార్యదర్శి బండా నర్సింహులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రైవేటు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టి.ఆవులయ్య, మున్సిపల్ కార్మిక యూనియన్ నాయకులు జి.నాగయ్య, మురళి, పాపయ్య, బాలయ్య, వెంకటయ్య, ఇంజనీరింగ్ కార్మికులు, నాయకులు మౌలాలి, వెంకట్రావు, కార్మికులు పాల్గొన్నారు.






## ఘనంగా ప్రారంభమైన 'ఆడుదాం ఆంధ్ర'

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమము టంగుటూరు మండలంలో అన్ని సచివాలయ పరిధిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల వద్ద ఘనంగా జరిగినవి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని తహసిల్దార్ కే.సంజీవరావు, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. తొలుత ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం3 కన్వీనర్ సోమేపల్లి మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, వ్యాయామ ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.అరుణ, శ్రీవిద్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని తహసిల్దార్ కే.సంజీవరావు ప్రారంభించారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్రా కొండేపి నియోజకవర్గ కోఆర్డినేటర్ తుల్లి బిల్లి అశోక బాబు, పంచాయతీ కార్యదర్శి అరుణ, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు జరిగినవి.

## గ్రామీణ ప్రజల ముంగిట్లోకి కేంద్ర పథకాలు

**- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కొండిశెట్టి రమణయ్య**

పామూరు, మేజర్‌న్యూస్: వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజల ముంగిట్లోకి తేవడం జరిగిందని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య అన్నారు. ఎంపీడీవో వి.శ్రీనివాసరావు నేతృత్వంలో మంగళవారం చింతలపాలెం, పామూరులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. యాత్రలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. రేషన్ కార్డు కలిగిన వారికి మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్ కుమార్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వికలాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

కంభం, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం, సంఘ కార్యాలయం నందు, దివంగత వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి సందర్భంగా, అంగవికలాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. 12 కుటుంబాల వారికి, కందిపప్పు,





గోధుమపిండి, ఉల్లిగడ్డలు, పంచదార, నూనె, సేమ్యాలు, జీడిపప్పు, చింతపండు, బట్టల సబ్బులు, స్నానపు సబ్బులు, పేస్టులు, షాంపూలు, ఉప్పు, కారం, పసుపు, తాలింపు గింజల ప్యాకెట్లు తదితర 16 రకాల వస్తువులను కిట్స్ రూపంలో వారికి అందజేశారు. అంతకుముందు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘ సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాసుల పాండు, కార్యదర్శి ఆకుల చక్రపాణి, కోశాధికారి తోట కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, అర్ధవీడు మండలాధ్యక్షుడు, మేడూరి వెంకట్రావు, సభ్యులు మామిళ్ళ చంద్రశేఖర్, నాగిశెట్టి కృష్ణమోహన్, ఓసిహెచ్ నరసింహులు, పగిడి రమణ, మొలకపురి వెంకటేశ్వర్లు, సూరే ప్రసాద్, శ్రీరాం వెంకటేశ్వర్లు, రమేష్, బాత్తిని ప్రసాద్, తాడవ వెంకటేశ్వర్లు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, రంగా గురించి ఉపన్యసించారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఆడుదాం ఆంధ్ర

కందుకూరు,మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పట్టణంలోని టిఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌లోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ విద్యాదరి,ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం లో తొలిసారిగా గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజుల పాటు నిర్వహించనున్న మెగా క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలు,5.09 లక్షల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ,47 రోజులు 5 దశల్లో నిర్వహణ ఉంటుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ప్రత్యేక ప్రణాళిక అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయశేఖర్, కమీషనర్ ఎస్




మనోహర్, జడ్పిటిసి ఎంపిపీ సర్పంచులు మండల నాయకులు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది

కందుకూరు,మేజర్‌న్యూస్: సిపిఐ ప్రజల పక్షాన నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య అన్నారు. సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కందుకూరు పట్టణంలోని అన్ని శాఖలలో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను నమ్మించి అధికారాన్ని కైవసం చేసుకున్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనిని కూడా చేయకుండా వారి సొంత స్వలాభాల కోసం దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినిందని ఆయన ఆరోపించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక సీట్లను గెలిపించుకునేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్, సిపిఐ నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ దత్త జయంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో కొలువైయున్న శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహికముగా స్వామివారికి సహస్రనామార్చన నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి వారిని పట్టు వస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ఎస్.సాయినాథ్ శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు దత్త జయంతి విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదములు అందజేసి ఆశీర్వచనము చేశారు. పూజలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద్ వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంకు శాశ్వత ఉభయ దాతలుగా ఒంగోలు వాస్తవ్యులు కృష్ణారెడ్డి దంపతులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమములను ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఏసీ చెంచులు, విసి రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు, ఈర్ల గురవయ్య, ఒప్పుకోటయ్య పర్యవేక్షించారు.



## అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన బిటిప

కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు బిటిఏ సంఘీభావం తెలిపింది. మంగళవారం బిటిఏ ఉపాధ్యాయ సంఘం నాయకులు దర్నా శిబిరానికి వెళ్ల మద్దతు తెలిపారు. బిటిఏ రాష్ట్ర నాయకులు కే మోహన్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులపై కక్షగడుతుందని నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని తెలిపారు. అంగన్వాడీలు ప్రభుత్వం ఎంత నిర్బంధం పెట్టిన వారి సమస్యల కోసం పోరాటం చేస్తున్నారని అన్నార అంగన్వాడీల సమ్మెకు ఆర్థికంగా సహకారాన్ని అందించారు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఖాళీ ప్లేట్లు తో శిబిరం వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రహమత్ ఉంది సార్ రాజేశ్వరి ప్రభావతి శంషాబాద్ అనురాధ రాధ సిఐటియు ఎస్ఏ గౌస్ అంగన్వాడీ ఆయాలు టీచర్లు అందరూ పాల్గొన్నారు.



## బిపిసిఎల్ పైప్ లైన్ నిర్మాణ పనులు అడ్డగింత

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: భారత్ పెట్రోలియం కార్పొరేషన్ నిర్మిస్తున్న పైప్ లైన్ నిర్మాణ పనులను సింగరాయకొండ మండలంలో మంగళవారం రైతులు అడ్డుకున్నారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం ఓడరేవు నుండి హైదరాబాద్ వరకు బిపిసిఎల్ గ్యాస్, ఆయిల్ రవాణాకు పైపులైను నిర్మాణం చేపట్టింది. సింగరాయకొండ మండలంలోని బింగినపల్లి పంచాయతీలో ఇప్పటికే పైప్ లైన్ నిర్మాణం పూర్తయింది. పాత సింగరాయకొండ గ్రామపంచాయతీలో పైప్లైన్ నిర్మాణం కొనసాగుతుంది. అయితే పాత సింగరాయకొండ పైప్ లైన్ నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు. పైపులైన్ నిర్మాణ స్థలంలో జామాయిల్ తోటలు సాగు చేసి ఉన్నారు. ఈ తోటలు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇనాం భూములు. ఈ ఇనాం భూములు దశాబ్దాలుగా గ్రామానికి చెందిన కొందరు రైతులు సాగు చేసుకుంటున్నారు. అవి ఇనాం భూములు కావడంతో జామాయిల్ చెట్ల తొలగింపుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి నష్టపరిహారం చెల్లించింది. ఆలయానికి బదులు పంట సాగు చేసిన తమకు నష్టపరిహారం చెల్లించాలని పైప్ లైన్ నిర్మాణాన్ని అడ్డుకున్న రైతులు డిమాండ్ చేశారు. పాత సింగరాయకొండతో పాటు సింగరాయకొండ, సోమరాజు పల్లి గ్రామపంచాయతీలో వందలాది ఎకరాల భూములు ఇనాం భూములుగానే ఉన్నాయి. వందలాది ఇల్లు కూడా ఇనాం భూములలోనే నిర్మించి నివసిస్తున్నారు. గతంలో ఈ ఇనాం భూముల క్రయవిక్రయాలు కూడా జరిగాయి.కానీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం హయాంలో 2013 సంవత్సరంలో చేసిన చట్టం ప్రకారం ఇనాం భూములన్నింటినీ ఆలయ భూములుగా నమోదు చేశారు. ఆనాటి నుండి భూములు, ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలు కూడా నిలిచిపోయాయి.

## క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్ ,మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా



మంగళవారం వారు క్రీడా జ్యోతిని వెలిగించి జాతీయ జెండాలతో మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆర్డీఓ జాన్ ఇర్విన్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు కబాడీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్, కమీషనర్‌లు కబాడీ ఆడి క్రీడా



కారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీ షనర్ డివిఎస్ నారా యణరావు, ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, సింగిల్ విండో అద్యక్షులు సంగు సుబ్బారెడ్డి, వైసీపి నాయకులు రామనబోయిన శ్రీనివాసులు, రంగనాయకులురెడ్డి, టి.సుజాత, వెంకటేశ్వర్లు, శ్రీరాం సతీష్, దేవకీ రాజీవ్, దేవరాజ్, సత్యవతి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేను జగనన్నతోనే ఉన్నాను..

## - ఎప్పటికీ జగనన్నతోనే నా రాజకీయ జీవితం కొనసాగుతుంది - ఎమ్మెల్యే అన్నా రాంబాబు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైస్సార్సీపీ గిద్దలూరు సీటు నాదే.. గెలుపు నాదే.. ఎదుర్కోలేని టిడిపి చీఫ్ ట్రిక్కులతో ప్రచారం చేస్తోంది. జగనన్న అండదండలు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గిద్దలూరు ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన నేను ప్రజా క్షేత్రంలో సేవలందిస్తూ, ప్రజల మన్ననలు, జగనన్న చేత ప్రశంసలు పొందుతుండగా ఇది గిట్టని వారు, రాజకీయంగా నేరుగా నన్ను ఎదుర్కోలేక ప్రత్యర్థులు చేస్తున్న జిమ్మిక్కు ప్రచారాన్ని గిద్దలూరు నియోజకవర్గం ప్రజానీకం నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ప్రజా క్షేత్రంలో మునుపటి కంటే ముమ్మురంగా పర్యటించడం కోసం అవసరమైన విశ్రాంతి తీసుకుంటుండగా కొందరు కుటిల, కుయుక్తులతో కూడిన ప్రత్యర్థులు. నేనుపార్టీమారుతున్నారని, టీడీపీలో చేరుతున్నారని, ఈ పార్టీలో ఏమీ లేదని నిర్ణయించుకున్నానని విష ప్రచారం చేస్తున్నారు.

# ప్రజలు మనస్సు గెలిచిన ప్రజా నాయకుడు జగనన్న

## - ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్ధిశెట్టి





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలు మనస్సు తెలుసుకొని వారికి ఉపయోగ పడే పథకాలను ప్రవేశ పెట్టి ప్రజలు మనస్సు గెలుచుకొన్న ప్రజా నాయకుడు జగనన్న అని ఎమెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ అన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో మంగళవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొదించటంతోపాటు, దేహధారుడ్యాన్ని పెంచటానికి ఉపయోగ పడతాయని అన్నారు. క్రీడాకారులు కుప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు కల్పిస్తుందని అన్నారు. జగన్ ప్రజలకు అవసరమాయ్యే పథకాల ను మాత్రమే ప్రవేశ పెడతారని అన్నారు. అందుకు నిదర్శనమే ఆరోగ్య శ్రీ అని, గతంలో 5లక్షలు వరకే పరిమితమని ప్రస్తుతం జగనన్న 25లక్షలు వరకు పెంచడానిఅన్నారు. గ్రామీణ క్రీడాలకు పెద్ద పీట వేశారని, ఈ పోటీలలో గ్రామీణ ప్రాంతాలకు సంబందించిన 5ఆటల పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముందుగా 500అడుగుల జాతీయ జండాతో తహసీల్దార్ కార్యాలయం వద్ద నుండి క్రీడా మైదానం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పిడి రవికుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ మేనేజర్ లోకనాథం, నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, యంపిడిఓ హనుమంత రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆడిట్ శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## - ఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎపి ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి హాజరై సందేశాన్ని ఇచ్చారు. బండి శ్రీనివాసరావు



మాట్లాడుతూ ఆడిట్ శాఖలోని ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి ఎపి ఎన్‌జివో సంఘం మద్దతు అన్ని వేళలా ఉంటుందని హామి ఇచ్చారు. జిల్లాలోని యూనిట్ ఆఫీసులు ఏర్పాటు చేయడానికి రవాణా భత్యం రాష్ట్ర ఆడిట్ శాఖకు కావల్సిన మౌళిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి కృషి చేస్తామని తెలిపారు. కె.శివారెడ్డి మాట్లాడుతూ ఆడిట్ శాఖ ఉద్యోగులు ఇబ్బందులు పరిష్కరించుటలో ఎన్‌జిఓ సంఘం బాధ్యత వహిస్తుందని హామి ఇచ్చారు. రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో ఎపి ఎన్‌జివో సంఘాలతో కలపి ఆడిట్ శాఖ ఉద్యోగులు కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు పొదరాళ్ల అజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ఏడుకొండలు, ఎపి ఎన్‌జివో జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మాధవి, శివ కుమార్, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, మంజేష్, కిషోర్ తదితరులు పాల్గొని ఉపన్యసించారు.

# ఆడుదాం ఆంధ్ర ప్రారంభం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంఈఓ గుర్రం పెద్దిరాజు రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చారన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, ఉపాధ్యాయులు వైసీపీ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆడుదాం ఆంధ్రలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత ఏదో పేద ప్రజల కోసం విద్యార్థుల కోసం మంచి భవిష్యత్తు చేపట్టాలని ఉద్దేశంతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్



పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పాలేటి వెంకటరత్నం రవి దంపతులు, మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, ఆ గ్రామ ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి కలిసి షటిల్ ఆడటం చూసే ప్రజలను చూపులను ఆకర్షించింది. ఈ గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు గతం ఎన్నడూ ఎవ్వరూ చేపట్టలేదని ఈ కార్యక్రమం చాలా బాగా ఉందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. అయితే ఉదయం పదకొండు గంటల నుంచి ప్రారంభించిన జగన్ అన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం సచివాల సిబ్బంది సహకారంతో నోడల్ అధికారి బి.నాగేంద్ర వదన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం బాగుందన్నారు. అయితే క్రీడల్లో ఉత్సాహం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మనమంతా కలిసి మెలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు కృషి చేయాలన్నారు క్రీడల్లో ఆటలు ఆడి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు కాసేపు షటిల్ ఆడుతున్న సర్పంచ్ దంపతులు ఎంపీటీసీ దంపతులు ప్రజలు చాలాసేపు ఉండి చూసి ఆనందించగలరు. గ్రామంలో కూడా ఇటువంటి కార్యక్రమాలు వైసిపి ప్రభుత్వం చేపట్టడం శోచనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం గత రెండు రోజుల నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య గ్రామంలో ఆటలాడే స్థలంను గుర్తించి సహకరించి ఈ కార్యక్రమం చేయుటకు సహకరించినందుకు మరోసారి వాళ్ళని అభినందించారు.

# జీవితంలో క్రీడలు ఒక భాగమే

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మానవుని జీవితంలో క్రీడలు ఒక భాగమేనని, క్రీడలు వలన ఆరోగ్యానికి సంబంధించి పలు ఉపయోగాలు ఉన్నాయని మండల వైకాపా కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగల్లులో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను మంగళవారం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నా స్రృజానత్మ కత ను వెలికి తీసేందుకు ఉప యోగ పడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలలో రాణించాలని కోరారు. క్రీడా కారులకు సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ వరగని బాల సుందర రావు బ్యాట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# గంగమ్మ... అర్చక సమస్య తీర్చమ్మ

## - గంగమ్మ గర్భ గుడికి తాళం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రసిద్ధిగాంచిన గుంటీ గంగా భవాని దేవస్థానంలో అమ్మవారి అర్చక రాలుగా పీ.విజయలక్ష్మి పని చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు అదనపు పూజారిని నియమించారు. దేవాదాయ శాఖ ఆదేశాలు ఇచ్చారు. ఆలయ పూజారి పీ.విజయ లక్ష్మి అమ్మ వారి ఆలయ గర్భ గుడికి తాళం వేసి వెళ్లి పోవటం వల్ల దేవాదాయ శాఖ అధికారులు పీ.కార్తిక్ స్థానిక ఎస్ఐ వైవి రమణయ్యకు సమాచారం ఇచ్చారు. గుడి వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా అదనపు పోలీసు అధికారులు ముండ్లమూరు, ఎస్ఐ వైవీ కృష్ణయ్య బందోబస్తుకు వచ్చారు. చివరకు తాళం తీయక పోయే సరికి దేవదాయ శాఖ అధికారులు పోలీసులు అధికారులు వెళ్లి పోయారు. అర్చక సమస్య తీర్చమని గుంటి గంగమ్మ భక్తులు అమ్మవారిని వేడుకుంటున్నారు.



# జగనన్న ఆడుదాం ఆంధ్రను ప్రారంభించిన ఎంపీపీ బెల్లం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో ఉన్న సచివాలయ కేంద్ర పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం ఎంపీడీవో కే.జలజాశ్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఇంతవరకు ఇటువంటి కార్యక్రమాలు ఎవరు పెట్టలేదని భరోసాగా మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం సత్యనారాయణ తెలిపారు. అయితే ఇక్కడ ఈ కార్యక్రమం ఒక పండగ వాతావరణం నిర్వహించారు అయితే ఈ కార్యక్రమం విజయవంతం చేయాలంటే మండల స్థాయి అధికారుల సహకారం ఎంతో అవసరం ఉందన్నారు అయితే దీనికి నడిపించేందుకు సహకరించిన ఎంపీడీవో కే.జలజాస్మి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఎంత చక్కటి కార్యక్రమం విద్యార్థులు విద్యతో కాకుండా ఆట పాటలతో కూడా క్రీడల్లో కూడా ముందు అడుగులో ఉండాలి క్రీడల్లో ఉత్సాహం చూపించింది. ఎందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం గొప్ప విశేషమని మరోసారి గుర్తు చేశారు. అయితే ఈ కార్యక్రమం ఎంతమంది పాల్గొనడం చాలా గొప్ప విశేషం అన్నారు ప్రభుత్వం నుంచి వచ్చిన మెటీరియల్తో ఆడటం చాలా ఆనందంగా ఉందని అందులో మహిళలు, అధికారులు కూడా షటిల్ ఆడటం బాగుందన్నారు. ఈ కార్యక్రమం కొనసాగించేంత వరకు ఆపకుండా విజయవంతం చేయుటకు సహకరించాలని మరోసారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సర్పంచ్ కె.పున్నారావు, ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి - జడ్పిటీసి కస్తూరిరెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని గురువాజిపేట, వంగపాడు, చీర్లదిన్నె గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పిటిసి కస్తూరి రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. వ్యాయామం, క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరమై పోతాయన్నారు. యువకులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జె.మల్లిఖార్జునరావు, గ్రామ సర్పంచ్ కే.సౌందర్య, మండల రైతు అధ్యక్షులు పోలక సిద్ధారెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరిరెడ్డి, కనిగిరి రూరల్ యూత్ లీడర్ సంగటి మహేందర్ రెడ్డి, జమ్మలమడక సర్పంచ్ పాశం కొండయ్య, ఎంపీటీసీ రెక్కల విజయలక్ష్మి, గజ్జల నరసింహారెడ్డి, అంబటి వీర నాగిరెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, వంగపాడు సర్పంచ్ రావులపల్లి తిరుపతయ్య, కృష్ణపురం సర్పంచ్ నరాల వెంకటరెడ్డి, గురుస్వామి, పెద్ద మస్తాన్, వాలంటరీలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రతో క్రీడారంగం అభివృద్ధి - సర్పంచ్ ఖాదరబీబుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామీణస్థాయిలో క్రీడా ఆణిముత్యాలను వెలికితీసి రాష్ట్రంలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు సర్పంచ్ షేక్ ఖాదరబీ బుజ్జి అన్నారు. మంగళవారం మండలంలోని కోవిలంపాడు సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను సర్పంచ్ ఖాదరబీబుజ్జి, మండల స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి ఆసక్తి గల క్రీడా ఆణిముత్యాలు వెలికితీసి జాతీయ అంతర్జతీయ స్థాయిలో రాణించడానికి ఆడుదాం ఆంధ్ర క్రీడలు ఉపయోగపడతాయని క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈసందర్భంగా స్థానిక కదిరిబాబురావు వ్యవసాయ ఉద్యానవన కళాశాలల క్రీడాకారులకు స్థానిక క్రీడా కారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, యంపిడిఓ రామచంద్రరావు, యంఇఓ ప్రసాదరావు, సర్పంచ్ బుజ్జి, కార్యదర్శి మహేష్, సచివాలయం సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు సీతాదేవి నగర్ కాలనీలో నివాసముంటున్న భుక్యా లక్ష్మీబాయి నిరుపేదలు కావడంతో, విషయం తెలుసుకున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకులు అందజేసి తమ దాతృ త్వాన్ని చాటుకున్నారు. సరుకులు అందజేసిన వారిలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ శతాబ్ది కోలలపూడి ప్రెసిడెంట్ కె.నిర్మల, ఐఎస్ఓ ఎం.అరుణ, కస్తూరి రమణ ఉన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్రీడారంగంలో గ్రామస్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం పలువురు అధికారులు నాయకులు మొక్కుబడిగా ప్రారంభించారు. ప్రభుత్వం రెండువారాల ముందే క్రీడాకిట్లు అందజేసి గ్రామస్థాయిలో క్రీడాకారులకు అవగాహన కల్పించాలని సూచించగా స్థానిక అధికారులు అవేమీ మాకు పట్టవంటూ కనీసం ప్రారంభానికి మీడియా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడం విశేషం. మంగళవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పలువురు అధికారులు నాయకులు ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి క్రీడలలో రాణించే క్రీడాకారులను మరింత అభివృద్ధి చేసి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామస్థాయిలో అవగాహన కల్పించి క్రీడలలో పాల్గొనే విధంగా కృషిచేయాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా భాధ్యతగా అధికారులు సచివాలయం సిబ్బంది పనిచేయాలని అన్నారు. అనంతరం వివిధ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, యంపిడిఓ రామచంద్రరావు,యంఇఓ ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ శ్రీరాంపద్మావతి, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ నరసయ్య, నాయకులు భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, దుగ్గిరెడి ్డజయరెడ్డి, బి.రమణయ్య, రమేష్, జె.లక్ష్మీదేవి, పంచాయితీ కార్యదర్శులు రాంప్రసాద్, వాణి, సచివాలయం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

**మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి**

మార్టూరు, మేజర్‌న్యూస్: సమాజంలోని మనిషి మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయని కోలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హైస్కూల్ నందు అడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను ఆయన ప్రారంభించారు. గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు జరగటం సంతోష పరిమాణమని అన్నారు. ఈ సందర్భంగా షటిల్ ఆడి, ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు హరిబాబు, స్వాముల్, వి.ఆర్.ఓ రాంబాబు, పి.ఈ.టి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది వేదమని, అంజనీదేవి, రేష్మ, గోపి, వీరస్వామి, అబ్బయ్య, ఆశా సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మస్తాన్ రెడ్డి**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను పిడికిటివానిపల్లి జిల్లా పరిషత్

ఉన్నత పాఠశాల నందు మంగళవారం స్థానిక సర్పంచ్ నారు మస్తాన్ రెడ్డి మండల నాయకులు బోగోలు వెంకటసుబ్బారెడ్డి, యంఆర్వో దాసు, యంఇఓ పంచాయితీ కార్యదర్శి అశోక్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

**అడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట.**

కొల్లూరు మేజర్ న్యూస్. కొల్లూరు ప్రభుత్వ హై స్కూల్ మైధానంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబుముఖ్య అతిధిగా అశేష క్రీడాకారుల నడుమ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా సంబరాల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు కరచాలనం చేసుకుని పరిచయం చెసుకున్నారు. వరికూటి అశోక్ బాబు మొదటగా షెట్టిల్ పోటీలను ప్రారంబించి అభిమానుల కోరిక మేరకు కాసేపు షెట్టిల్ అడ్డి ఆనందడోలికల్లో ముంచారు. ఈ కార్యక్రమంలో వేమూరు ఏఎంసీ చైర్మన్ ఉప్పు శిరీష,జే సి ఎస్ కన్వీనర్ ఐల సుబ్బారావు, వైసిపి నాయకులు మురాల రాంబాబు కనపర్తి మోహన్ రావు మాతంగి రత్నకుమార్ కూచిపూడి.మోషే చిలకా ప్రకాశం,గంట రంగారావు తోడేటి రత్నాకర్ అమ్మిరి శెట్టి శ్రీధర్, పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**క్రీడలలో శారీరక దృఢత్వం పెంపొందుతుంది**

కర్లపాలెం ,మేజర్‌న్యూస్.క్రీడలలో శారీరక దృఢత్వం పెంపొందుతుందని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ,ఎంపీటీసీ సభ్యులు సాంబశివ రావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం గ్రామంలో అడదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రారంభించారు. సాంబశివరావు మా ట్లాడు తూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరం ఉందన్నారు. క్రీడా స్ఫూర్తిని తెలియ జేసే విధంగా క్రీడాకారులతో ప్రమాణ స్వీకారం చేయిం చా రు. అడదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ ,మండల ,జిల్లా ,రాష్ట్రస్థాయి అధి కారులందరికి ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు,సచి వాలయ సిబ్బంది,వాలేంటర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభం**

కంభం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడుదాం ఆంధ్ర కార్యక్రమంను కంభం మండలం నందు కంభం పంచాయతీలోని 4 సచివాలయాలు, కందులాపురం పంచాయతీలోని 3 సచివాలయాలు, చిన్న కంభం పంచాయతీ మొత్తం 8 సచివాలయాలకు సంబంధించి ప్రోగ్రాం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు ప్రారంభించడం జరిగినది. అదే విధంగా మిగతా పంచాయతీల యందు కూడా ప్రజప్రతినిధుల ద్వారా కార్యక్రమము ప్రారంభించడం జరిగినది. కార్యక్రమంలో కంభం మండల ఎంపీపీ జడ్పీటీసీ కంభం సర్పంచ్ ఉప సర్పంచ్, కందులాపురం సర్పంచ్, చిన్న కంభం సర్పంచ్, ఎంపీటీసీలు, మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్పెషల్ అధికారులు ఎంపీడీఓ, ఈఓ (పిఆర్, ఆర్‌డి), యమ్ఈఓ 1, 2, సచివాలయ సిబ్బంది, స్పోర్ట్స్ వాలంటీర్స్, ప్రజలు పాల్గొనడం జరిగినది.







## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఆడుదాం ఆంధ్ర - సర్పంచ్ కిరణ్మయి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ఆణిముత్యాలను దేశానికి అందించే గొప్ప అవకాశం ఉంటుందని, యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి చన్నయ్య అన్నారు.మంగళవారం భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గ్రామీణ యువతకు క్రీడాస్ఫూర్తిని అలవర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు.యువతకు వ్యా యా మం జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. తొలి రోజు జరిగిన వాలీబాల్ పోటీలలో సిక్స్ బుల్లెట్స్ మరియు గన్ షాట్ టీంల మధ్య రసవత్తరంగా సాగిన మ్యాచ్లో సిక్స్ బుల్లెట్స్ టీం 2-1 తేడాతో విజయం సాధించి మండల స్థాయికి అర్హత సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు చందలూరి రామకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాస రావు,పంచా యతీ ఉపసర్ప ంచ్ బూర్లే రామ ప్రసాదు,ఎంపీటీసీ సభ్యు లు కౌతరపు పద్మావతి,సచివాలయ సిబ్బంది, పాఠశాల వ్యాయోమ ఉపా ధ్యాయు లు చేబ్రోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకి ఆశాలు వినతి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఆశ వర్కర్స్ యూనియన్ మద్దిపాడు మండలం కమిటీ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఎమ్మార్వో రజిని కుమారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ వేదింపులు ఆపాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు నాయకులు ఆంజనేయులు, ఆదిలక్ష్మి, ఆషా వర్కర్స్ ఉన్నారు.

## 'వంగవీటి మోహనరంగా' కు ఘననివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తిలో స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా 35వ వర్ధంతిని ఘనంగా జరిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనని వాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పేదల పెన్నిధి వంగవీటి



మోహనరంగా అన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా రంగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జె.శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు భీమన వెంకట్రావు, పత్తి కోటేశ్వరరావు, ఆముదాలపల్లి ప్రమీల రామబ్రహ్మం, తప్పెట బాబురావు, షేక్ ఖాదర్ భాషా, పాలడుగు సుబ్బారావు, సూది శ్రీకాంత్, భీమన రమేష్, పిన్నిక శ్రీనివాసరావు, తాతినేని రాము, తాతినేని శ్రీనివాసరావు, సూది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఐక్యపోరాటం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఐక్యంగా పోరాటం చేయాలని సిఐటియు నాయకులు వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్



యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య, పట్టణ కార్యదర్శి పి.ఏడుకొండలు, పట్టణ నాయకులు పి.పద్మ, ఏ.కోటేశ్వరరావు, కె.గోవిందు, ఆర్.కోటేశ్వరరావు, ఎం.దాసు, పిచ్చయ్య, సామియేలు, చెన్నమ్మ, కోటేశ్వరి, రమణ, సరిత, సురేఖ, కళ్యాణి, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి

### - ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని బండ్లమూడి సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ప్రారంబించారు. ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలో మైలురాయి అన్నారు. ఇది అందరూ పాల్గొనే గొప్ప పండుగ అన్నారు. 47 రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆరోగ్యం



సరిగా ఉండాలంటే మన జీవితంలో క్రడలు అవసరమన్నారు. క్రీడలతో అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. మంచి ఆరోగ్యానికి స్పోర్ట్స్ ఎంతగానో ఉపయాగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవేంద్ర, సర్పంచ్ వెంకటలక్ష్మి, ఎంపిటిసి యానం విజయలక్ష్మి, శేషరెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాదుల్లారా రండి... తిరిగి రండి

- దేశంలో రాహుల్ గాంధీ ని ప్రధాని చేద్దాం
- 2024 దేశములో మరియు ఏపీలో అధికారంలోకి వస్తాం
- ఆంధ్రప్రదేశ్ కు పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- దేశంలో మతోన్మాద బిజెపిని,రాష్ట్రంలో రాక్షస పాలనను అంతం చేయండి
- 2024 ఎన్నికలకు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చిన



యర్రగొండపాలెం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో దేశములో మరియు ఆంధ్ర ప్రదేశ్ లోనూ ఇందిరమ్మ రాజ్యమే వస్తుందని,మొన్న కర్ణాటక నిన్న తెలంగాణ రేపు ఆంధ్రప్రదేశ్ లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ఏపీసిసి సభ్యులు ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాయలసీమ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీల అమలు,రైతులకు 3 లక్షల వరకు రుణమాఫీ వంటగ్యాస్ సిలిండర్ 500 కు ఇస్తామని అలాగే ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ మొదలైన అంశాల మేనిఫెస్టోతో ప్రజల్లోకి వస్తున్నామని వారు వివరించారు.మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదం ప్రజల్లో మొదలైందని తెలియజేశారు కాంగ్రెస్ వాదుల్లారా రండి తిరిగి రండి దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే కృత నిశ్చయంతో కాంగ్రెస్ పార్టీ విజయానికి మనందరం సారదులుగా వ్యవహరించాలన్నారు పాత కాంగ్రెస్ నాయకులు తిరిగి సొంతగూటికి రావాలని వారు పిలుపునిచ్చారు పునర్విభజన చట్టంలో ఉన్న హామీలను సైతం నెరవేర్చకుండా తుంగలో తొక్కి ఆంధ్ర ప్రజలను దారుణంగా మోసగించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి పంపాలని కోరారు రిజర్వేషన్లు తీసేయాలనే కుట్రతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా పార్టీ కొరకు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు

# ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉపాధిహామీ పనులలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్లో గుర్తించిన నగదును వెంటనే రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి. కుటుంబాలకు 100 రోజుల పనిదినాలను కచ్చితంగా కల్పించాలన్నారు. ఉపాధి పనులలో హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలను కచ్చితంగా ఇవ్వాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడానికి ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. హెూటళ్లు, కళ్యాణ



మండపాలు, రెస్టారెంట్లు, దుకాణాల వద్ద ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, రానున్న రోజుల్లో ప్లాస్టిక్ కనుమరుగయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఏ.ఎన్.ఎం.లు అపరిశుభ్రతను గుర్తించి వెక్టర్ హైజీన్ యాప్లో అప్లోడ్ చేయాలని, ఈ సమస్యలను పంచాయతీ సెక్రటరీ వెంటనే పరిష్కరించి తిరిగి యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలైన సచివాలయాలు, ఆర్.బి.కె.లు, హెల్త్ క్లినిక్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. పూర్తి అయిన భవనాలను సంబంధిత శాఖలకు వెంటనే అప్పగించాలన్నారు. ఏజెన్సీ సమస్యలను పరిష్కరించి పనులు త్వరితగతిన పూర్తియ్యేలా చూడాలన్నారు. ఇందులో భాగంగా జలజీవన్ మిషన్ పనులు, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ- జగనన్న పాలవెల్లువ వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పి.డి. పేరయ్య, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉద్యావన శాఖ అధికారి గోపీచంద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి: బిటిఎ డిమాండ్



ఒంగోలు, మేజ్‌న్యూస్ : బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ మంగళవారం డీఈఓ విఎస్ సుబ్బారావుని కలిసి వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి మూడో తేదీ రాష్ట్ర ప్రభుత్వము ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో జరపాలని కోరడం జరిగింది. గతంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు కూడా ఇచ్చి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపిన పరిస్థితులు ఉన్నాయి. మధ్యలో కోవిడ్ కారణంగా వాయిదాలు వేయడం జరిగింది. పాఠశాలలో గుణాత్మక విద్యను అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఉపాధ్యాయ వ్యక్తిగత సమస్యలు కూడా చర్చించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి అన్నిటికి సానుకూలంగా స్పందించారు. డి ఇ ఓ తో చర్చలలో పాల్గొన్న వారిలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తెన జాలరామయ్య, మాదాసు రంగనాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు, జిల్లా కోశాధికారి గంటనపల్లి శ్రీనివాసులు, జిల్లా నాయకులు ఎద్దు రమేష్, మేడికొండ మాధవరావు, సుదర్శ కోటేశ్వరరావు, చిటి తోటి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఆడుదాం ఆంధ్ర

పొదిలి,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో




మంగళవారం ఉల్లాసంగా ప్రారం భమైంది. పాం ˇశాల ఆవరణ నుంచి విశ్వనాథపురం సెంటర్ వరకు అధికారులు, వైసీపీ నాయకులు, క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆవరణలో క్రీడా పోటీలను ఆరంభిం చారు. కార్య క్రమంలో తహసిల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి, కమిషనర్ డానియేల్ జోషెఫ్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ తారావాణి, నగర కన్వీనర్ షేక్.నూర్జహాన్, జిల్లా ప్రదాన కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, బీసీ వింగ్ అధ్యక్షులు పులిగొర్ల



శ్రీనివాసరావు, మావనత సంస్థ అధ్యక్షులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, దోర్నాల నారాయణరెడ్డి, లెక్చరర్లు, సచివాలయం ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు భోజనవితరణ అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీరాజ్యం, కుమారుడు సిద్దు దంపతులచే మంగళవారం భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించగా పీఠం గురుస్వాములు బిక్షదాతలు లక్ష్మిరాజ్యం కుమారుడు సిద్దు దంపతులను కుటుంబ సభ్యులను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా పేరయ్య జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పల్లెపాటి పేరయ్య 75వ జన్మదినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పట్టణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, ఒంగోలు రచయిత సంఘ అధ్యక్షులు పొన్నూరి శ్రీనివాసులు, రచయిత సంఘ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్‌లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో ఘనంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జిల్లా సెక్రటరీ సిహెచ్ రాంబాబు, వక్తలు పేరయ్య నిబద్ధత, మంచితనాన్ని, సామాజిక సేవలను కొనియాడారు.

## సముద్రంలో యువకుడు గల్లంతు

**- ఇద్దరిని రక్షించిన పోలీసులు**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: సముద్రంలో మునుగుతూ ప్రమాదవశాత్తు యువకుడు గల్లంతైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే పామూరు మండలం ముచపాడు గ్రామానికి చెందిన కుటుంబం క్రిస్మస్ పండగ అనంతరం సముద్ర స్నానం నిమిత్తం కొత్తపట్నం బీచ్‌కు మూడు గంటల సమయంలో రావడం జరిగింది. అయితే అందరూ కలిసి సముద్ర స్థానం చేస్తుండగా కేసినపల్లి ప్రవీణ్, జోగిపాటి రాము, జోగిపాటి అమృత ముగ్గురు చేతులు పట్టుకొని మునుగుతుండగా అలల ఉధృతికి సముద్రంలో పడిపోయారు. ఇది గమనించిన స్థానికులు మెరైన్ పోలీసులు వారిని రక్షించే ప్రయత్నం చేయగా కేసినపల్లి ప్రవీణ్ అనే వ్యక్తి గల్లంతయ్యాడు. మిగిలిన రాము, అమృతలను మెరైన్ సిబ్బంది స్థానికులు రక్షించి బయటకు తీసుకుని రావడం జరిగింది. అమృత ఎక్కువ నీళ్లు తాగడంతో అపస్మారక స్థితిలో పడిపోయింది. చికిత్స నిమిత్తం కొత్తపట్నం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి పంపారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. మీరందరూ క్రిస్మస్ పండగ సందర్భంగా పండగ చేసుకుని తిరిగి రేపు హైదరాబాదు వెళ్లనుండాలని తెలిసింది. అక్కడ ఈ కుటుంబం అంతా కూలీ, బేల్దారి పని చేసుకుని జీవనం సాగిస్తుంటారని తెలిపారు. అనుకోకుండా ఈ సంఘటన జరగడం ఆటో డ్రైవర్ గల్లంతవడంతో ఆ కుటుంబం విషాద ఛాయలో మునిగింది. విషయం తెలుసుకున్న కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం







మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షక, పేద మధ్యతరగతి ,రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదే నని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య అన్నారు. పట్టణంలోని యానాది కాలనీలో సిపిఐ పార్టీ 99వ హావర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1917వ సంవత్సరంలో రష్యా దేశంలో సోషలిస్టు మహా విప్లవం విజయవంతం కావడంతో 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, సిపిఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, దుప్పట్ల కాశయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దోపిడీ లేని సమాజ నిర్మాణమే లక్ష్యం**

పామూరు, మేజర్‌న్యూస్: దేశంలో దోపిడీ సమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల సహాయ కార్యదర్శులు పాలపర్తి మస్తాన్ రావు, రాగిపాటి సూరిబాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు, వెంకటరెడ్డి, అబిశెట్టి, సెంట్రింగ్ యూనియన్ నాయకులు మాలకొండయ్య, రమణారెడ్డి, సిపిఐ నాయకులు మహేష్, ప్రసాదు, రమణయ్య, పత్తి శీను, జానీ బాషా పాల్గొన్నారు.

**99వ సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో బెల్లంకొండ వెంకట్ రంగయ్య మాజీ సర్పంచ్ స్తూపం దగ్గర మంగళవారం తురిమెళ్ళ సిపిఐ పార్టీ కార్యదర్శి జక్కా అంకయ్య పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మార్పు జోసెఫ్, బి.వెంకటసుబ్బయ్య, జి.నాగరాజు, కోళ్ల పిచ్చి రంగయ్య, కోళ్ల రాము, బెల్లంకొండ ఆజాద్, బెల్లంకొండ భాను, టి.పోలయ్య, సిహెచ్ శ్రీను, పాల్గొన్నారు.

**కర్లపాలెంలో...**

కర్లపాలెం ,మేజర్‌న్యూస్ .కర్లపాలెం మండలము సిపిఐ పార్టీ ఆధ్వర్యములో కమ్యూనిస్టు పార్టి 99 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యకర్తలు ఘనముగా నిర్వ హించారు .సీపీఐ జెండాను శవనం శ్రీరాములు మాస్టారు గారి ఇంటి దగ్గర అవిస్కరించారు.నాము - నిరుపేదల కోసం అనేక పోరాటాలు చేసి భూమి లేని వారికి భూమి పంపిణి చేసి ఇళ్ళ స్థలము లేని వారికి స్టలములు సీపీఐ పోరాటాల ఫలితంగానే వచ్చాయన్నారు .పేద వాళ్లకు ఎల్లప్పుడు అండ దండగా సీపీఐ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా , మండల సీపీఐ కార్యదర్శి శవనం హరిబాబు, నాగబాబు, ఆచారి , సాంబయ్య పాల్గొన్నారు.

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మంగళవారం సిఎస్ పురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటరులో సిపిఐ జెండాను మండల కార్యదర్శి యస్ కెవై పెదమస్తాన్, నాయకులు ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో పలుగ్రామాల్లో సిపిఐ జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెదమస్తాన్, యం.మాలకొండయ్య, రాగియేసు, పాలమ్మ, అంకమ్మ, చెంచయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

**పేదల పక్షపాతిగా సిపిఐ పార్టీ**

కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల పక్షపాతిగా పెట్టుబడి దారీ, బూర్జువా వ్యవస్థలకు వ్యతిరేకంగా నిన్నదిస్తూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల విధానాలను ఎండగడుతూ కార్మిక, కర్షక, మహిళ, యువజన విద్యార్థి ఉద్యోగ, కళాకారులతో పాటు బలహీన బడుగు వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిపిఐ శత వసంతానికి అడుగుపెడుతున్న 99వ వ్యవస్థాపక దినాన్ని జరుపుకోవటం హర్షనీయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సుబ్బారావు, మీరావలి, కనిగిరి మున్సిపల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాసివలి, ఆలూరి కోటయ్య, నాసర్, కిరణ్, పి.సుబ్రహ్మణ్యం, చంద్రమోహన్, వినోద్, శేషయ్య, సామ్యేలు, ఐజాక్, సుధాకర్ , సునీత, అన్వరులా, ఇమాం హుస్సేన్, ఖాదర్ బాషా, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.








## కాంగ్రెస్ పార్టీ జెండా విష్కరణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం జరుగుతుందని మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ పేర్కొన్నారు. మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో ని స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గాసమన్వయకర్తసయ్యద్ జావిద్ అన్వర్, మార్కాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లాయర్ సయ్యద్ జావిద్ అన్వర్, మార్కాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు రైతు సంఘ నాయకుడు గాలి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి కాశిమలి, జిల్లా ఓబీసీ చైర్మన్ కాలే మస్తాన్, షేక్ ఇస్మాయిల్, బి రామిరెడ్డి, షమీర్, కృష్ణారెడ్డి గ్రామప్రజలుపాల్గొన్నారు.

## ప్లేట్లు మోగించి అంగన్వాడీలు నిరసన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరింది. మండల కేంద్రమైన మద్దిపాడులోని దీక్షా శిబిరంలో అంగన్వాడీలు ప్లేట్లు మోగించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేశారు.గ్రానైట్ యూనియన్ కార్య దర్శి బి.వీరాంజనేయులు, ఓబులేసు, ఎల్ ఐసి ఏజెంట్స్ యూనియన్ రాష్ట్ర నాయ కులు బి.వెంకట్రావు మద్దతు తెలియ జేశారు. సమ్మెలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, రైతు సంఘం మండల నాయకులు కనపర్తి సుబ్బారావు, ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి, జయప్రద, లక్ష్మీ, సుజాత, నాగలక్ష్మి, రజిని, గోవిందమ్మ, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అంగన్‌వాడీల సత్తా ఏమిటో చూపిస్తాం

కంభం, మేజర్‌న్యూస్: మాట ఇచ్చావు మాట తప్పినావు మా ఆకలి కేకలు నీకు వినిపించవా మా బాధలు వేదనలు శోధనలు గత 15 రోజుల నుంచి మీకు వినిపిస్తున్న కనీసం మాపై కనికరం చూపించకుండా మా జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాన్ని మా సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపిస్తాం ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం అని అంగన్వాడీ కార్యకర్తలు ఆకలి కేకలతో పళ్లెం గరిటతో శబ్దం మోతలు చేస్తూ వారి ఆవేదన వ్యక్తం తెలిపారు. నిరవధిక సమ్మె కార్యక్రమం 15వ రోజు కంభం పట్టణంలోని కందులపురం సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు షేక్ మహ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బట్టి గ్రాడ్యుటీని మరియు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ తర్వాత జీతంతో సగం పించన్ ఇవ్వాలని, డిఏడిఏలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని, వేసవి సెలవులు ఇవ్వాలని అంగన్వాడి కార్యకర్తలు కోరిన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే 15 రోజులు సమ్మె కార్యక్రమం పూర్తయిందని ప్రభుత్వం దిగి రాకపోతే అంగన్వాడీ కార్యకర్తల సత్తా ఏమిటో ప్రభుత్వానికి రుచి చూపిస్తామని ఆయన అన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలయాలు కలిసికట్టుగా పోరాడుతాం పోరాడుతాం తాను ప్రాణాలు పోయినా సరే, మా హక్కులు సాధించుకొంటాం మనిగరిట పల్లెలతో శబ్దలతో వినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ అన్వర్ బాషా, ఏఐటియుసి అధ్యక్షురాలు సరళ, ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, పాల్గొన్నారు..

## పొగాకు పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పొగాకు పంటలో సస్యరక్షణ చర్యలు సుస్థిర వ్యవసాయ పద్ధతులు పురుగుమందుల యాజమాన్యం పురుగుమందుల వాడటం వచ్చే అనారోగ్యం సమస్యలు జీవ సంబంధిత పురుగుల మందుల వాడటం పురుగుమందుల అవిశేషాల నిర్మూలన పొగాకులో తలదించి పిలక మందుల వాడటం వలన వచ్చే లాభాలు వివిధ రకాల సిలింద్ర నోమాలు తెగులు నివారణ మందుల ఎంపిక ఎరువుల యాజమాన్యం బోర్డు ద్వారా రాయితీపై ఇస్తున్న ఉపకరణాల గురించి రైతులకు క్షేత్ర సహాయ సిబ్బందికి మంగళవారం బోర్డు సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శిక్షణలో రైతులు వీలైనంతవరకు రసా యనిక ఎరువులు వాడటం తగ్గించాలన్నారు. జీవ సంబ ంధిత పురుగుల మందుల వాడటంపై ముగ్గు చూప వలెను మోతాదులో మించి పురుగుమందులు తగిన మోతాదులో వాడవని అన్నారు మోతాదు మించి పురుగుమందులు అభిషేకాలు వచ్చిన ఎడల రూ.500లు అపరాధ రుసుమును విధించబడునని బోర్డు అధికారులు రైతులకు వివరించారు. అయితే పొగాకు తోటలో లింగకర్షణ బుట్టలు పక్షిస్తావనాలు తగిన మోతాదులో ఏర్పాటు చేసుకోవాలన్నారు. జీవ సంబంధితమైన ఎన్టీఆర్ 250 లీటర్లు ద్రావణాన్ని కషా యాన్ని కూడా వాడి పొగాకు రద్దీ పురుగును నివారిం చమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రేడింగ్ అధికారి జి.సిద్దయ్య రాజు, ఐటిసి వెంకట్రావు, సిపిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.